ఉత్తరవిశాఖ పరిస్థితి —4-వ పేజీ
దేవత శ్రీరామమూర్తి వర్ధంతి ఉత్సవాలు —3-వ పేజీ

ఆంధ్రపత్రిక.

వోటరుల ఇబ్బందులు — 3-వ పేజీ
బాలబాలికల విద్యావిధానం —1-వ పేజీ

316345

The Andhra Patrika, Madras. Regd. No. 1118. Vol 32. TUESDAY. 25th September, 1945. No. 147. వెల ఒకఅణా. Founder : K. Nageswara Rao.

'సంపూర్ణ స్వాతంత్ర్యమునకు తక్కువైనది ఏదీ భారతదేశానికి అంగీకారయోగ్యం కాదు'

బ్రిటిష్ ప్రతిపాదనలపై ఏ.ఐ.సి.సి. తీర్మానం

భారతజాతీయ సేన రక్షణకు కమిటీ ఏర్పాటు

బొంబయి సమావేశం ముగింపు ఘట్టాలు



నిన్న ప్రచురణం బొంబాయిలో అఖిలభారత కాంగ్రెసు కమిటీ సమావేశమును ప్రారంభోపన్యాసం చేస్తున్న రాష్ట్రపతి ఆజాద్.



బొంబాయి, సెప్టెంబరు 23: ఈ గోజున్నూ మనుగుగానేఉంది. సెలవుగోజు అయినందువల్ల వేలకొద్దీ స్త్రీలూ పురుషులూ ఏ. ఐ. సి. సి. పందిట్లోకి వచ్చినారు.

రెండో తీర్మానము బర్మా మలయా దేశాలలో హిందూ దేశీయులకుఉన్న హక్కులను గురించినది. ఆ బర్మా మలయా దేశాలవారి హక్కులకు ఏవిధమయిన భంగపాటున్నూ లేకుండా హిందూ దేశీయుల హక్కులను కాపాడవలెనని యీ కమిటి వారు అభిప్రాయపడు తున్నారు. ఇంతే కాకుండా బ్రిటిషు అధికార వర్గమువారు విదేశీయ పెట్టుబడితో కొత్తగా ఏర్పాటు చేసే వారికి ఎవరికిన్నీ బర్మా మలయా దేశాలవారి హక్కులకు భంగపాటు కలిగే టట్లుగా హక్కులను కలగచేయకూడదని కూడా తీర్మానములో ఉదహరించినారు.

మూడోతీర్మానము - బెలూచిస్థానములో ఉన్న అంజుమాన్ - ఇ-వతన్ సంఘాన్ని కాంగ్రెసు అనుబంధ సంఘముగా తీసుకోవలెనని ఏ ఏ పద్ధతులతో, ఏ ఏ మరతులతో అనుబంధ సంఘముగా తీసుకోవలసిం ది నిర్ణయము చేయ డానికి కాంగ్రెసు వర్కింగ్ కమిటివారికి అధికారము ఇచ్చినారు.

అంజుమాన్ సంఘమువారు కాంగ్రెసుకు అనుబంధసంఘముగా ఉండ వలచినట్లున్నూ కాంగ్రెసులోనే లీనము అయిపోవడానికి అంగీకరించినట్లున్నూ మవులానా ఆజాద్ వివరించినాడు. అంజుమాన్ సంఘమువారి ఆశయాలున్నూ ఉద్దేశాలున్నూ కాంగ్రెసువే. భేదము ఏమీలేదు.

ఈమూడు తీర్మానాలున్నూ ఏవిధమైన చర్చలేకుండా అంగీకరించడమైన తర్వాత ఆజాద్, పండిత జవహర్ లాల్ నెహ్రూలు ఇండియన్ నేషనల్ ఆర్మీనుగురించి నతీర్మానము ప్రతిపాదించినున్నారు.

తీర్మానము పూర్తిపాఠము.

"1942-వ సంవత్సరములో బర్మా మలయా దేశాలలో యేర్పడ్డ ఇండియన్ నేషనల్ ఆర్మీతాలూకు అనేకమంది అధికారులున్నూ, స్త్రీలూ పురుషులున్నూ పశ్చిమరంగమునుబాబు అనేకమంది ఇండియన్ సోల్జరులున్నూ యిప్పుడు ఇండియన్ జయిళ్లలోనూ, విదేశీయజయిళ్లలోనూ విచారణలకోసమున్నూ, తీర్పుల కోసమున్నూ ఎదురుచూస్తూ ఉన్నారని ఈ కమిటివారు విచారముతో తెలుసుకొన్నారు. ఈ పటాలము ఏర్పడ్డసమయములోనూ, తరువాతనున్నూ ఇండియా, మలయా, బర్మా, యింకా యితరప్రాంతాలలో పరిస్థితులనుబట్టిన్నీ ఈ ఆర్మీవారు ప్రకటించిన ఉద్దేశాలనుబట్టిన్నీ యుద్ధము చేస్తున్నవారుగానూ యుద్ధఖైదీలనుగానూ ఈ ఆర్మీ తాలూకు అధికారులనూ స్త్రీలనూ పురుషులనూ భావించి యుద్ధము సమాప్తము కాగానే విడుదలచేసి ఉండవలసింది. యుద్ధము సమాప్తము అయి పోయిన కారణాన్నిబట్టిన్నీ ఇంకా అనేకబలవత్తర భవిష్యత్కారణాలను బట్టిన్నీ ఇండియా స్వాతంత్ర్యముకోసము పోరు అధికారులూ స్త్రీలూ పురుషులూ ఎటువంటి పొరపాట్లుచేసి ఉన్నప్పటికిన్నీ ఆ సేనానికి పోరిని శిక్షించడము అన్యాయమని ఏ. ఐ. సి. సి. వారు గట్టిగా నమ్ముతున్నారు. హిందూ స్వాతంత్ర్యము నెలకొల్పడానికి వీరు మహోచ్చముగా పనిచేసినారు. వీరు ఇదివరకే నానాకష్టాలూ అనుభవించినారు. వీరిని యింకా అదనముగా శిక్షించడము అన్యాయము. అంతేకాదు. వీరిని శిక్షించినందువల్ల అసంఖ్యాకులయిన ఇండియనులు-ఇండియా యావత్తున్నూ భేదపడుతుంది. అందువల్ల ఇండియా ఇంగ్లాండులకు ఉన్న భేదభావము ఇంకా ఎక్కువ అవుతుంది. అందువల్ల ఈ ఆర్మీతాలూకు అధికారులనూ స్త్రీలనూ పురుషులనూ వదిలివేయవలసి ఉందని ఏ. ఐ. సి. సి. అత్యంత శ్రద్ధతో విశ్వసిస్తూ ఉంది."

"మలయా, బర్మా దేశాలలోనూ యింకా యితర ప్రాంతాలలోనూ ఇండియన్ ఇండిపెండెన్సు లీగులోచేరిన ఇండియన్ సివిలియనులను ఎవరినీ ఏ విధముగా బాధించకుండా ఉండవలెననీ ఏవిధమయిన అపరాధములు పాలు గాకుండా చూడవలెననీ ఏ. ఐ. సి. సి. నమ్ముతున్నది.

ఇంకా యీ సందర్భములో ఏ ఇండియన్ సోల్జరుకు కానీ సివిలియనుకు కానీ మరణదండనము విధించి ఉన్నట్లయితే ఆ శిక్షను అమలులో పెట్టరాదని నన్నీ ఏ. ఐ. సి. సి. వారు నమ్ముతున్నారు."

ఈ తీర్మానము ప్రతిపాదిస్తూ యీ విధముగా నెహ్రూ ఉపన్యాసము చేసినారు. "బ్రిటిషువారు సింగపూరు - మలయా - బర్మాలను వదిలిపెట్టి వచ్చినారు. ఇండియన్ ఆర్మీనిమాత్రముఅక్కడనే వదిలివేసినారు. వారి శ్రేయస్సుకోసము వదిలివేసినట్లుగా ప్రవర్తించడానికే వారిని అక్కడ వదిలివేసినారు. జపానువారు ఆక్రమించగానే జపానువారు తీయారుచేసిన ఇండియన్

2 వ పేజీచూడుము

'పరిష్కారమార్గమునుసూచించెనే గాని సమస్యల పరిష్కరింపలేదు'

బ్రిటిష్ ప్రతిపాదనలగూర్చి ఇండియాకార్యదర్శి లార్డ్ పెథిక్ లారెన్స్ అభిప్రాయం

ఎడింబర్గ్, సెప్టెంబరు 23: ప్రభుత్వ ప్రకటన గూర్చి భారతీయులు చేసిన విమర్శల మీద వ్యాఖ్యానిస్తూ, భారత కార్యదర్శియైన లార్డు పెథిక్ లారెన్సు, మనెల్ బర్గులో ఇలా ఉపన్యసించాడు: భారతీయుల ఈ విమర్శలవలన నాకు ఆపలత కానీ, ఆశ్చర్యముకానీ కలుగలేదు. భారత రాజకీయసమస్యలు జటిలమైనవి. అందుచే ప్రభుత్వ ప్రకటన ఈ సమస్యలకు పరిష్కార మార్గమును సూచించి యున్నదే కానీ పరిష్కరించి యుండలేదు.

ఈ మార్గము నడపదించినచో భారతీయులు స్వయంపరిపాలనా లక్ష్యమును చేరుకొనగలరు. ఈ ప్రయాణంలో భారతీయులకు కావలసిన ప్రోత్సాహము, కోరిన సాయము ఇవ్వడానికి నేను సంసిద్ధుడను.

బ్రిటిష్ కామన్ వెల్తులోని ప్రతిష్ఠకీ ఇతర వ్యక్తులతో నిర్బంధ బాంధవ్యముండదు; అనగా అసమ్మతిమైనచో సమిష్టిలో నుంచి తొలగిపోవచ్చును. కామన్వెల్తులో స్వయంపరిపాలన కల ప్రతిరాజ్యమునకు ఈ స్వేచ్ఛకలదు; భారతదేశ విషయంలో కూడా ఇదే అనవర్తించగలదు. కాని ఈ స్వేచ్ఛ నొసగినప్పటికీ ఆత్మశ్రేయస్సుకై భారతదేశము కామన్వెల్తులోనే కలిసి ఉండటానికి అంగీకరించగలదని నేను విశ్వసిస్తున్నాను.

ఉపన్యాస ప్రారంభంలో లార్డ్ పెథిక్ లారెన్సు ఇలా అన్నాడు: "బ్రిటన్ భారతదేశాలమధ్య సమాన భాగస్వామ్యము స్థాపించుటలోనా లక్ష్యమని నేను పత్రికా ప్రతినిధుల సమావేశంలో పదిలోకి రాగానే చెప్పడించాను.

బ్రిటిష్ ప్రజల్లో అధికసంఖ్యాకులు నా ఈ లక్ష్యములో ఏకీభవిస్తున్నారనడం నిస్సందేహము.

బ్రిటిష్ ప్రభుత్వ మాహ్వానించినపై లార్డు వేవెల్ ఇక్కడకు వచ్చాడు; చర్చల అనంతరం ఇండియాకు వెళ్లి, గత బుధవారం ప్రభుత్వప్రకటనను విడుదలచేశాడు. ఈ ప్రకటనలో రెండు ముఖ్య అంశాలున్నవి.

(i) భారతీయులు తమ స్వపరిపాలనా విధానాన్ని తామే స్వయముగా నిర్మించుకోడానికి వీలు కల్పించుట.

(ii) ప్రధానాంశీయులు ప్రాధాన్యం కల కేంద్రకార్యవర్గాన్ని సృష్టించడానికి గాను ప్రస్తుతం ప్రయత్నించడము.

కొరియాప్రజకుస్వపరిపాలన

వాషింగ్టన్, సెప్టెంబరు 23: కొరియాలో పోలియట్లు ఆక్రమించుకొన్న ప్రాంతాలలో స్వపరిపాలనా విధానమును రమ్యగలు అవలు పరచవారని తెలుపబడుచున్నది. కంకోళ్లాలో పలు రాజకీయపార్టీల ప్రతినిధులచేత ఏర్పడినవని తెలుస్తున్నది.

'భారతీయులకు బ్రిటనుపై విశ్వాసము కలిగింపవలెను'

బ్రిటిష్ ప్రభుత్వమునకు ఆంగ్లపత్రిక హితవు

లండన్, సెప్టెంబర్ 23: భారతదేశ సమస్యయనే ఈ పురాతన వేదనను ఈ తూరి అయినా అంతరింపజేయాలి అని "లేబర్లు న్యూస్" (సోషలిస్టు) పక్ష పత్రిక) సంపాదకీయంలో కాంగ్రెసు కూ బ్రిటిష్ ప్రభుత్వానికీ విజ్ఞప్తిచేసింది.

ఆ పత్రిక ఇలా వ్రాసింది. "కాంగ్రెసుకు ప్రభుత్వప్రకటన అసంతృప్తికరంగానూ, నిరాశాజనకంగానూ ఉన్నప్పటికీ ఎన్నికలలో పాల్గొనా నిశ్చయించింది. ప్రభుత్వ ప్రకటనలోని చిత్తశుద్ధిని గమనించవలసినదని కాంగ్రెసుకు, భారతీయులకు విజ్ఞప్తి చేయుచున్నాము. భారతదేశ జాతీయభావాలను విచ్ఛేదనమొనర్చి దేశమును స్వతంత్రమొనర్చ హృదయపూర్వకముగా బ్రిటిషుప్రభుత్వం వాంఛించడం బహుశః ఇదే తొలిసారి.

అన్నిపార్టీలు తమస్థానంనకు ప్రస్తుత ప్రతిపాదనలనే ఆధారపడగుట్టించడకు విచారకరమైన విషయమే అయినప్పటికీ, ప్రజలలో స్థిరంగా చిత్తశుద్ధి తగిన ప్రాధాన్య మివ్వకలయును.

బ్రిటిషు ప్రభుత్వమునకీ విజ్ఞప్తి చేయుచున్నాము.

బ్రిటిషు ప్రభుత్వమునయొక్క ప్రతిపాదనలు పంటనే కాదనుల ద్వారా అనులు జరిపి భారతీయులకు బ్రిటనుపై విశ్వాసము కలిగింపవలసియున్నది. రాజకీయ ఖైదీలందరినీ క్షమించి, కాంగ్రెసు సంస్థలమీద విధింపబడిన ఆంక్షలన్నింటినీ రద్దుచేయవలసియున్నది. రాజకీయ పక్షములకై పైలుకడు సమధిపంచి రాజకీయ హక్కులను కోల్పోయిన భారతీయులందరికినీ యథాపూర్వముగా సంపూర్ణరాజకీయహక్కులను ఇవ్వవలయును.

ఎన్నికల సమయంలో బ్రిటిష్ ఒక అఖిలపక్ష ప్రాతినిధ్యాన్ని భారతదేశానికి పంపవలెను. రాజకీయ విషయాలలో భారతదేశంలోని కింది స్థాయి అధికారవర్గముల దుర్ప్రవర్తనకు తీరుపడ్డది; పలాబుయూనియనిస్టు పక్షానికి అధికారవర్గం ఎన్నికలలో సాయంచేయుచున్నది అని అప్పుడే వదంతులువ్యాపిస్తున్నై. భారతదేశానికి ఎన్నికలప్పుడు ఒక బ్రిటిషు ప్రాతినిధ్యాన్ని పంపట్లయితే ఇట్టి అక్రమ చర్యలకు తావుండదు. మరోపక్షమువారు బ్రిటనుకు భారతదేశానికి మధ్య ఒక అలంఘ్యమైన అగడ్తను నిర్మించారు. కాని కార్మిక పక్షంవారికి చిత్తశుద్ధి ఉన్నది. భారతదేశానికి స్వాతంత్ర్యము నివ్వటానికి ఇదే ఆఖరు అవకాశము. ఈ అవకాశంకూడా వదులుకుంటే భారతదేశము బ్రిటిషు కామన్వెల్తులో ఉండటానికి ఎన్నడూ అంగీకరించక పోవచ్చును. ఈ అవకాశాన్ని మనము ఉపయోగించుకొన్నచో యథార్థమయిన ఏషియాటిక్ దేశాల స్వతంత్ర రాజకీయ సమష్టి నొకటానిని నిర్మించడానికి వీలౌతుంది. కార్మిక పక్షానికి ఈపని అసాధ్యంకాదు. బ్రిటిషు ప్రజాబాహుళ్యముయొక్క ప్రాపకముకల కార్మిక పక్షము భారత ప్రజలయెడ చిత్తశుద్ధితోనూ, న్యాయముగానూ ప్రవర్తించి వట్టిని ఎరుపును.

జపాన్ చక్రవర్తి పదవీపరిత్యాగం?

చుంకింగ్ వార్త నిరాధారమని టోకియో అధికారుల ప్రకటన



వాషింగ్టన్, సెప్టెంబరు 23: జపాన్ చక్రవర్తి హిరోహిటో రాజ్యపరిత్యాగం చేశాడనీ ఆయనబదులు క్రౌన్ ప్రిన్స్ అధికారానికి వస్తాడనీ ఫెడరల్ కమ్యూనికేషన్స్ కమిషను తెలిపిన వార్తను చుంకింగ్ రేడియో ప్రసారం చేసింది.

వార్తనిజంకాదట

టోకియో, సెప్టెంబరు 24: జపాన్ చక్రవర్తి హిరోహిటో రాజ్యత్యాగం చేసినట్లు చుంకింగ్ రేడియో తెలిపిన వార్త నిజం కాదని రాజగృహంయొక్క మంత్రి యీవాళ ఉదయం అధికార ప్రకటనలో తెలిపాడు.

జపాన్ చక్రవర్తి జబ్బుగానున్నాడనీ రాజ్యత్యాగం చేయగలడనీ వ్యాపించిన అనేక వదంతులు యీవాళ చక్రవర్తియే స్వయంగా పితృదేవతల ఉత్సవానికి హాజరుకావడంవల్ల నిరాధారమైనవని నెంచబడెను. రాజమందిరం ఆవరణలో జరిగిన యీ ఉత్సవానికి హిరోహిటో చక్రవర్తి పసుపు దుస్తులతో హాజరయ్యాడట.

మికాడ్లో రాజ్యాధికారం వదలుకోగలడనే వార్త నిరాధారమని జపాను ప్రధాని ప్రిన్సకొనోయి కూడా చెప్పినట్లు న్యూయార్కు రేడియో వార్త తెలుపుచున్నది.

చక్రవర్తి యెడల వైఖరి

వాషింగటన్, సెప్టెంబరు 23: చక్రవర్తి యెడల కఠినంగా వ్యవహరించవలెనా లేక దయచేయవలెనా వ్యవహరించవలెనా అనే విషయం అమెరికా సెనేటులో తర్కానికి రానున్నది.

చక్రవర్తి యెడల జనరలు మెకార్థరు అవలంబిస్తున్న వైఖరికి వ్యతిరేకంగా పోట్స్ డామ్ సభా నిర్ణయములలో ఏమైనా కలహాయని కెన్నెత్ వేరీ అనువాదకు సెనేటులో అడుగనున్నాడు. జపాన్లో ఆర్థిక సాంఘిక మార్పులయెడల ఆదరవు జూపుచున్నట్లు మిత్రప్రభుత్వాలు గావించియున్న ఒడంబడికలో ఏదైనా షరతు ఉన్నదాయని అడుగ ప్రశ్నిస్తున్నాడు.

జపాను యుద్ధము రూజ్ వెల్టుకు తెలుసునట!

న్యూయార్క్, సెప్టెంబరు 22: జపాను వారు యుద్ధము చేస్తారనే చంగతి రూజ్ వెల్టు అధ్యక్షుడికి ముందుగానే తెలుసునని అయితే యుద్ధాన్ని నిరోధించడాని విధులు అయినాసరినీ "లైఫ్" అనేపత్రికా సంపాదకుడు జాన్ హాంప్టన్ ఒకవ్యాసము తన పత్రికలో వ్రాసినాడు.

ఆ వ్యాసములో తన కానిమగాలు ఎట్లా నెరవేరవచ్చుండో చెప్పకుండా అధ్యక్షుడి దున్నికలకు పూర్వమే రూజ్ వెల్టుకు జపాన్ యుద్ధము విషయము తెలుసునంటాడు.

యుద్ధాన్ని నిరోధించకుండా యుద్ధానికి ప్రేరేపించడము చేసినాడని చేంబర్లిన్ అభిప్రాయము.

ఇండోచైనా ప్రధాన నగరం

తిరిగి ఫ్రెంచి అధికారులకు స్వాధీనం

సైగాన్, సెప్టెంబరు 24: ఇండోచైనా ప్రధానగరమును సైగాన్లో పరిపాలనాధికారమును ఫ్రెంచి అధికారులు నిన్న ఉదయం లాగుకొన్నారని డెయిలీ హెరాల్డుపత్రికా విలేఖరి తెలుపుచున్నాడు. ఒకవారంరోజులనుండి ఫ్రెంచివారు అన్నామిస్ ప్రజలు ప్రభుత్వాధికారమును స్వాధీనమొనర్చుకోటానికి తాపత్రయపడు చుండిరి. ఫ్రెంచిజనులు దొరికినన్ని ఆయుధాలతో యీ కార్యానికి సిద్ధంగా ఉండాలని రహస్యంగా కోరబడిరి. ప్రధాన ఆయువుపట్టు ప్రదేశాలను వారు నిన్న ఆక్రమించుకొని తమ అధికారాన్ని స్థాపించగలిగారు. రాయిటర్.

విదేశాంగమంత్రుల సభ సమాప్తి?

ఏ విషయం మీదనూ తీర్మానం జరుగలేదు

హంగరీ విషయంలో తీవ్ర అభిప్రాయభేదాలు

లండన్, సెప్టెంబరు 22: యూరోపు రాజ్యాల పునర్నిర్మాణ సమస్యలవిషయమై చర్చిస్తున్న అయిదు అగ్రదేశాల విదేశాంగ మంత్రుల మధ్య అభిప్రాయభేదాలు ఏర్పడియున్నయన బ్రిటిషు విదేశాంగమంత్రి బెవిన్ యీవాళ అట్లీప్రధానిని దర్శించి భేదాభిప్రాయాలవల్ల కలిగిన నష్టాలను తెలియజేశాడని తెలుస్తున్నది.

మంత్రులసభలో యిరుకు భేదాభిప్రాయాల నిష్కర్ష మాత్రమే ఏర్పడియున్నది. గానీ సమావేశం యిప్పటికి భగ్నం కాలేదని రాజ్యాంగవర్గాలవారు అంటున్నారు. ఈ సభ రేపు సమావేశమై అజెండాలో గల సమస్యలన్నిటినీ విమర్శించి, ఎట్టి నిర్ణయానికి రాకుండా బహుశాముగిసిపోవచ్చునని అభిప్రాయపడుచున్నారు.

బాల్కన్ శాంతి షరతుల విషయమై చర్చ మొదలైనప్పటి నుండియే విభేదాలు బయలుదేరినట్టి నిర్ణయాలు జరుగవీళ్లకుండా అడ్డుపడగలేవు. చర్చ నిన్న సాగవలసియుండి నిన్నకూడా వాయిదా పడెను. సోవియటు విదేశాంగ మంత్రి మొలోటోవ్తో బ్రిటిష్ అమెరికన్ విదేశాంగ మంత్రులు ప్రత్యేకంగా చర్చించారు. కాని దానివల్ల ప్రయోజనం కలిగినట్లు తోచదు. తరువాత జరిగిన సైనికి సమావేశంలో చర్చనీయాంశాలు విషయమై ఆంగ్లా చర్చసాగలేదు.

రష్యా ఆక్షేపణ

లండన్, సెప్టెంబరు 23: హంగరీ సంధి షరతుల ఉల్లంఘనం ప్రాన్సు-బ్రిటనులకు సమానంలేనని, యుద్ధవిరామ పత్రం సంతకం చేసిన రష్యా, బ్రిటను, అమెరికా దేశాలే ఆవిషయం నిర్ణయించవలసి యుండునని సోవియట్లు తెలిసినారని తెలుస్తున్నది. ఈతరగానూ మూలాలనే సమావేశం కొంతసేపు ఆగిపోయింది. రాయిటరు.

ఆంధ్ర ఏ. ఐ. సి. సి. సభ్యులకు

బొంబాయిలో సన్మానము

బొంబాయి, సెప్టెంబరు 23: బొంబాయి ఆంధ్రమహాసభ ఇతర మిత్ర సంస్థల వారును కలిసి ఆంధ్రదేశం నుంచివచ్చిన ఏ. ఐ. సి. సి. సభ్యులకును, ప్రేక్షకులకును బహిరంగ సన్మానమిచ్చారు. బొంబాయి పురపాలకవర్గ సభ్యులైన ఎస్. ఎల్. పైలాన్ సమావేశానికి అధ్యక్షత వహించారు. కాంగ్రెసు కార్యనిర్వాహకవర్గ సభ్యులైన శ్రీ పట్టాభి సీతారామయ్యగారు, ఆం. రా. కాం సంఘ అధ్యక్షులైన శ్రీ బం. ప్రకాశంగారు, కార్యదర్శి శ్రీ కళా వెంకట్రావుగారు, కల్లూరి సుబ్బారావుగారు, శ్రీమతి కె. రామసుబ్బమ్మ, టి. విశ్వనాథముగార్లు, ఇంకొకొందరు సమావేశంలో పాల్గొన్నారు.

అతిథులకు స్వాగతమిస్తూ అధ్యక్షుడు ఆంధ్రుల చరిత్రమ కొనియాడి దేశసేవకు కాంగ్రెసు వాయుత్వాన ఆంధ్రులు కావించిన త్యాగములను వర్ణిస్తూ తెలిపి. ఆగస్టుఉద్యమంలో ఆంధ్రు లవలంబించిన విధానము ఇతర రాష్ట్రీయులకు గూడ ఆదర్శప్రాయమని వారుగ్రహించి.

ఆంధ్రనాయకులు స్వాగతానికి జవాబు చెబుతూ, బొంబాయి ఆంధ్రుల సేవా శక్తిని బట్టి ఇతరులు మెచ్చుకొని ఎక్కువ కలిగిన ఆంధ్రులు తమపూర్వసంస్కృతా సంప్రదాయమును తమ మాతృభాషను మరువరాదని ఉద్బోధించి. ఆపైన తెలుగు పాటతో సభ ముగిసినది.

గంటల పంచాంగం

పార్థివ సం॥ భాద్రపద బ॥ చవితి 1945 సం॥ సెప్టెం 25 మంగళవారం

సూ॥ ఉ॥ సా॥ 6-1 చ॥ సా॥ 6-15 వర్జ్యం తె 5-24 మొ 6-52 కు.

బ॥ పంచమి సెప్టెం 26 బుధవారం

బు॥ పం॥ సా॥ 3-29 శ్ర॥ సా॥ 4-29 వర్జ్యం లేదు.

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ భాద్రపద బ॥ చవితి మంగళవారము

ఎ. ఐ. సి. సి.

"అగ్నిలో సంస్కారము పొందిన బంగారము మేలిమిబంగారమై ఏ విధముగ ప్రకాశించునో అదేవిధముగ కష్టములను అనుభవించినవాడూ నూతన దివ్యతేజముతో ప్రకాశిస్తాడు"

ఈ అరబ్బీవాక్యముతో కాంగ్రెస్ అధ్యక్షులు మౌలానా ఆజాద్, గత శుక్రవారము బొంబాయిలో అఖిల భారత కాంగ్రెస్‌కమిటీ సమావేశమును ప్రారంభించినారు.

సభను ముగించివేస్తు కాంగ్రెస్‌వాదుల నుద్దేశించి ఒక హితవాక్యమును, అధికారివర్గములనుద్దేశించి ఒక హెచ్చరికనూ పలికినారు. "నాయకులను నిర్బంధించి ప్రజలకు దూరము చేసి, స్వాతంత్ర్యజ్వాలలను ఆర్పివేయగలమని బ్రిటిషుప్రభుత్వము వారు తలంచినారు. కాని నాయకులను నిర్బంధించిన తరువాత ఏమి జరిగినా, ఆ సంఘటనలవల్ల ఆ జ్వాలలను ఆర్పివేయుట అసాధ్యమని రూఢిఅయినది. ఆ ఉద్వేగముతోనే మనము ఇక్కడకు వచ్చినాము. అదే విధముగ ఇక్కడనుంచి తిరిగి వెళ్లవలసినదిగ మిమ్ములను కోరుచున్నాను. పూర్వముకంటె మనము ఇప్పుడు మన గమ్యస్థానమునకు చేరువలో ఉన్నాము. సమగ్రజాతీయవ్యక్తిత్వమును పొందుటకు మనము సాగించుచున్న పురోగమనమును ఎవ్వరూ అడ్డజాలరు."

శుక్ర, శని, ఆదివారములు సమావేశములందు వివిధరాష్ట్రప్రతినిధుల ప్రసంగముల పరిశీలించిన రాష్ట్రపతి వెలిబుచ్చిన ఆత్మవిశ్వాసము, అంతిమ విజయమున దృఢతర విశ్వాసము ప్రస్ఫుటముగ గోచరించును. సమావేశమునకు హాజరైన ముప్పయివేల ప్రేక్షకులు, ఆవరణ వెలుపల నాయకుల దర్శనము కొరకు వేచిఉన్న దాదాపు రెండున్నరలక్షల ప్రజలు, కాంగ్రెసుకు ప్రజాసేకమున గల ప్రాపకమునకు, దేశమున గల ప్రతిష్ఠకు నిదర్శనములు.

మూడు సంవత్సరముల నిర్బంధ అజ్ఞాతవాస మనుభవించినను, ప్రభుత్వ క్రౌర్యమునకు, అధికారుల తీవ్రనిర్బంధ చర్యలకు గురి అయినను కాంగ్రెసు బలహీనము కాలేదు. ప్రజలలో నిస్పృహ ఏర్పడినదనీ, దేశము ప్రతిష్టంభనా పరిష్కారమునకు తహతహలాడుచూ ఉన్నదనీ గత మూడుసంవత్సరములుగా ప్రచారముచేయుచూ ఉన్నవారికి బొంబాయి సమావేశము కనువిప్పు కాగలదు.

మంచి గావించిన ప్రధాన తీర్మానములు రెండు నేడు, సభ్యులు కోరుచున్నట్లు స్వతంత్ర భారతదేశమును అతిక్షిప్రకాలమున నెలకొల్పుటకు కాంగ్రెసు కృతనిశ్చయమై యున్నట్లు స్పష్టమయినది.

అటు ప్రభుత్వముతో గాని, ఇటు ముస్లింలీగ్‌తోగాని రాయబారములు జరపడము అనేది ఇంక ఉండదని సమావేశము స్పష్టము చేసినది. కాంగ్రెసు విధాన సమర్థులకు పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ పటేలు ప్రభృతులు చక్కని సమాధానములు చెప్పినారు. ముస్లింలీగ్‌ను తృప్తిపరచయత్నించవలసినదని కొందరు సూచింపగా లీగ్ దరిదాపులకు నెళ్లమని పటేలు, నెహ్రూలు స్పష్టముచేసినారు. ముస్లిం ప్రజలలో కాంగ్రెసుకు ప్రాపకము లేదని సూచింపగా తన వెంట సంయుక్త రాష్ట్రములలో సంచారంచేసి నిజస్థితిని తెలుసుకోవలసిందని నెహ్రూ సవాలుచేసినాడు.

ఇక ప్రభుత్వముతో ఏవిధమైన రాయబారములూ జరపరాదనే విషయములో చాలామంది పట్టుదలగా ఉన్నారు. "సాధ్యమైతే రాజీ సంభాషణలు, పరిష్కార పద్ధతి అనుసరణ," అన్న ప్రయోగమునకు సభలో ప్రకటితమైన అసమ్మతి భవిష్యత్ సంఘటనలకు సూచిక కావచ్చును.

రానున్న ఎన్నికలు, బ్రిటిష్ ప్రభుత్వ ప్రతిపాదనల విషయమై కమిటీ తీర్మానము భారతప్రజాభిప్రాయమును ప్రతిఫలింప చేయుచున్న దనుటలో సందేహము లేదు. ఎన్నికలలో కాంగ్రెస్ అఖండవిజయమును పొందగలదని పంత్, పటేల్, నెహ్రూ ప్రభృతులు ప్రకటించిన విశ్వాసము నిరాధారము కాజాలదు.

భారత జాతీయసేనకు చెందిన వారికి సహాయము చేయుటకు, ఒక డిఫెన్సుకమిటీని ఏర్పాటు చేయుటవలన కాంగ్రెస్ తన విధ్యుక్తధర్మమును నిర్వర్తించినది.

ఆగస్టు పోరాటమున ప్రభుత్వ నిర్బంధవిధానమును జయప్రదంగ, ధైర్యసాహసములతో ప్రతిఘటించినవారి నెల్ల అభినందించుటన్నల్ల గత మూడు సంవత్సరములుగ "క్విట్ ఇండియా" తీర్మాన విమర్శలు, "ప్రజల దౌర్జన్యచర్యల నిరసనము" చేసినవారికి తగిన సమాధానము చెప్పినది.

ఆగ్నేయ ఆసియా భవిష్యత్తు, మలయా, బర్మాలలోనిభారతీయుల సమస్యలు, పెట్రోలింగు నిలువల పరిష్కారము మొదలైన ప్రధానాంశములపై గావించిన తీర్మానములు సమయోచితముగనున్నవి.

మొదటి రోజు సమావేశము శబ్దగ్రాహక యంత్రముల సహాయ నిరాకరణమువల్ల కొంత నిరుత్సాహకారణమైనను, శని, ఆదివారములు సమావేశములు జయప్రదముగ కొనసాగినందున బొంబాయి సమావేశము నిర్విఘ్నముగానే కొనసాగినదని చెప్పవచ్చు.

కాని, ఆగస్టు తీర్మాన కర్త గాంధిజీ అస్వస్థతవల్ల సభకు హాజరు కాలేకపోవుట, ఇంకనూ 13 మంది అఖిలభారత కాంగ్రెసు కమిటీ సభ్యులు కారాగారములందుండుటవల్లనూ, 1942-45 సంవత్సరములమధ్య ప్రముఖదేశసేవకులు, నాయకులుఉద్యమగతులగుటవల్లను బొంబాయి సమావేశమును విషాదచ్ఛాయలూనరించినవి. స్వాతంత్ర్య వీరుల సంస్మరించి కమిటీ ధన్యత చెందినది. భారతస్వాతంత్ర్యమును సంపాదించి వీరి ఆత్మలకు శాంతి చేకూర్చవలెనను పట్టుదలతో సభ్యులు స్వరాష్ట్రోన్నతులు అగుట ముదావహము.

బొంబయి సమావేశ పరిసమాప్తి

(1-వ పేజీ తరువాయి)

నేషనల్ ఆర్మీలో కొంతమంది చేరినారు. ఇప్పుడు తిరిగి బ్రిటిషువారు సింగపూరు మలయా బర్మా దేశాలలో ప్రవేశించి ఆనాటి పరిస్థితులవారిని నేరస్థులుగా చూస్తున్నారు. రాజద్రోహముకింద వీరిని శిక్షించడానికి వీలులేదని మనము అంటున్నాము. ఇందుకు, సర్ తేజ బహదూరు సప్రూ, భూలాభాయి దేశాయి, డాక్టరు కె. యన్. కాట్జు, పండిత జవాహర్‌లాల్ నెహ్రూ, రఘునందనశరణ్ అభిప్రాయాలతో ఒక డిఫెన్స సంఘాన్ని ఏర్పాటు చేయవలెనని కాంగ్రెసు కార్యవర్గమువారు నిశ్చయించినారు. ఈ డిఫెన్స కమిటివారు నేరస్థుల వర్గరహంచి కానీ, వారి బంధువుల వర్గరహంచికానీ, అవసరమయిన విషయాలను తెలుసుకొని వారితరపున పని చేస్తారు.

బర్మా నేషనల్ ఆర్మీకన్నీ ఇండియన్ నేషనల్ ఆర్మీకన్నీ తేడాలేదు. అట్లా అయినప్పటికిన్నీ బర్మావారిని ఒక విధముగానూ ఇండియన్ నేషనల్ ఆర్మీవారిని మరొక విధముగానూ చూస్తూ ఉన్నారు.

ఇంతకూ వీరిఘోర తప్పిదము ఏమంటే వీరు ఇండియా స్వాతంత్ర్యము కోసము పోరాడ లేలచినారు. అంతకన్నా వీరుచేసిన నేరములేదు. వీరిని శిక్షించేట్లయితే దేశము దేశమంతా క్షోభిస్తుంది. వీరిపన్నిహిత సంబంధీకులు బ్రిటిషు ఆర్మీకొలువులో ఉన్నవారున్నూ బాధపడుతారు. దేశములో సర్వత్రా అసంతృప్తి ఏర్పడుతుంది."

ఇది జవాహర్‌లాల్ ఉపన్యాస సంగ్రహము. ఈ తీర్మానాన్ని డా॥ ప్రఫుల్ల చంద్రఘోష్ బలపరుస్తూ ఈ విధముగా చెప్పినాడు.

"యుద్ధము అయిపోయి రెండుమాసాలయింది. కాని గవర్నమెంటువారి మతిమటుకు మారలేదు. సెక్యూరిటి ఖయిదీలను ఇంకా విడుదలచేయలేదు. తమ పని సాగించుకోడానికి ఇతరులను బాధించడము గవర్నమెంటువారి ధర్మము అయిపోయింది. జర్మనులతో కిందటియుద్ధములో జెక్కులూ పోలులూ పోరాడినారు. యుద్ధము అయిపోయిన తరువాత వారిని గౌరవించినారు. ఇండియన్ నేషనల్ ఆర్మీవారు జెక్కులకన్నా పోలులకన్నా ఎక్కువ నేరము చేయలేదు. ఈ సందర్భములో ఈ దేశభక్తులను శిక్షించడానికి ఆత్మగౌరవము ఉన్న ఏ భారతీయుడున్నూ ధరించజాలకుండు."

ఢిల్లీ వాస్తవ్యుడు లాలా దేశబంధు గుప్తా ఈ తీర్మానానికి సవరణ ప్రతిపాదించినాడు. ఇండియా తీరము వదలి పెట్టి వెళ్లమన్నందుకు కోర్టు మార్షల్ వారు దీర్ఘశిక్షలు విధించిన ఇండియన్ సోల్జర్లనున్నూ విడుదలచేయవలెనని తీర్మానములో చిపర ఉంచవలసిందని సవరణ ఈ సవరణను గురించి గుప్తా ఈ విధముగా ప్రసంగించినాడు.

"హిందూదేశానికి స్వాతంత్ర్యము ఇచ్చేటంతవరకున్నూ మేము పశ్చిమరంగానికి వెళ్లి పోరాడమని అనేకమంది ఇండియన్ సోల్జర్లు చెప్పి ఇండియా తీరము వదిలి వెళ్లడానికి నిరాకరించినారు. వారి అందరికీ కోర్టు మార్షల్‌వారు పధ్నాలుగు సంవత్సరాల కారాగార శిక్ష వేసినారు. మేము కూలికి పోల్లూడేవాండ్లము కామని పశ్చిమరంగానికి వాండ్లు పోలేదు. బొంబాయిలో ఓడ ఎక్కడానికి వాండ్లు ఒప్పుకోలేదు. అందుకు వారిని అరెస్టుచేసి కోర్టు మార్షల్‌వారు శిక్ష వేసినారు. దీనిని గురించి కమ్యునిస్టు సోదరులు సవరణను ప్రతిపాదిస్తారనుకొన్నాను. వారు ఇప్పుడు మెదలకుండా ఊరుకొన్నారు. రష్యా యుద్ధములో చేరేటంతవరకున్నూ ఈ యుద్ధము సామ్రాజ్య యుద్ధమనిన్నీ ఆ సోల్జర్లు బొంబాయినుంచి యుద్ధానికి పోరాదనిన్నీ ఆనాడు కమ్యునిస్టులు ప్రోత్సాహించినారు."

ఘనశ్యామ్ జేతానంద (సింధు) పయి సవరణలో పశ్చిమరంగానికి పోనిరాకరించి శిక్షితులయినవారిని వెంటనే విడుదల చేయవలసిందనే వాక్యము చేర్చవలసిందిగా సవరణ ప్రతిపాదించినాడు.

శ్రీ శేషంద్రఘాట్గి తీర్మానములో "ఎంత పొరపాటు అయినప్పటికిన్నీ" అనే పంక్తి తీసివేయవలసిందని ప్రతిపాదించినాడు.

సర్దార్ ప్రతాప్‌సింగ్ శిక్షించిన వారి నందరిని విడుదలచేయవలసిందని సవరణ ప్రతిపాదిస్తూ "ఇండియా నుంచి బర్మా మలయా దేశాలకు వెళ్లిన సోల్జర్లను బ్రిటిషువారు దగదిచి పచ్చినారు. వాళ్లు జపానువాండ్లు చేతుల్లో పడిపోయినారు. సుభాష్ బోసు పటాలములో చేరి మాతృదేశ స్వాతంత్ర్యము కోసము పోరాడుకన్నా వారికి తరతరాలోపాయము లేకపోయింది. అందుకు వారిని యెదరు మిచ్చుకోకుండా ఉండగలరు? వారిని కోర్టు మార్షల్ చేయడానికి దేశము సహించదు," అని చెప్పినాడు.

లాలా దేశబంధు గుప్తా-జేతానంద ప్రతిపాదించిన సవరణలను పండిత జవాహర్‌లాల్ అంగీకరించినాడు. శ్రీ శేషంద్ర సవరణను త్రోసివేయడము అయింది. సర్దార్ ప్రతాప్ సవరణను ఉపసంహరించుకొన్నాడు. సవరణచేసిన తీర్మానము నెగ్గింది.

వేవెలు ప్రసంగంగూర్చిన తీర్మానము

సర్దార్ పటేలుగారి యుపన్యాసం

వేవెలుప్రసంగములో చేయబడిన సూచనలుచాలా అసంతృప్తికరముగానున్న వనే తీర్మానమును సర్దారు వల్లభాయి పటేలుగారు (కాంగ్రెసు పార్లమెంటరీ కమిటీ నాయకుడు) నేడు అఖిల భారత కాంగ్రెసు కమిటీయందు ప్రతిపాదించుచు ఉపన్యసించారు:—

తీర్మానము

వేవెలుప్రభువు చేసిన ప్రసంగమును బ్రిటిషు ప్రధాని ప్రసంగమును అ. భా. కాం. కమిటీవారు శ్రద్ధగా పరిశీలించారు. బ్రిటిషువారు ఇండియా విషయములో సంకల్పించెడి చర్యలను విమర్శించవలసినది. బ్రిటిషు గవర్నమెంటు తరపున 1942 సం॥ మార్చి నెలలో సర్ స్టాఫర్డు క్రిప్సుగారు చేసిన సూచనలనే తిరిగి యిప్పుడు బ్రిటిషువారు అముఖ్యమైనకొలది మార్పులతో పునశ్చరణ చేయుచున్నారు. ఆనాటి క్రిప్సు సూచనలను కాంగ్రెసువారు ఆమోదించియుండలేదు. యుద్ధంసమాప్తమైనప్పటికీ, ఇంగ్లండులోని బ్రిటిషు మంత్రివర్గము మారినప్పటికీ, భారతదేశయోధుల బ్రిటిషు వైఖరి మార్పు చెందినట్లుగా లేదు. భారతదేశపురోభివృద్ధికి బ్రిటిషు సంతవరకు కాలహరణము చేయుటయును, కొత్తభిక్షులను కొత్తధర్మసమస్యలను కల్పించుటయును బ్రిటిషువారి ధోరణిగా నున్నది. పై జెప్పిన రెండు ప్రసంగములలోను భారతదేశ స్వాతంత్ర్యమునుగూర్చిన ప్రస్తావనలేదు. సంపూర్ణస్వాతంత్ర్యమే తప్ప అంతకు తక్కువైన దేదియున్నూ కాంగ్రెసున్నూ భారతజాతియున్నూ అంగీకరించజాలదు. ఇప్పుడు చేయబడిన సూచనలు అ. భా. కాం. కమిటీవారి అభిప్రాయమునుబట్టి చాలా సందిగ్ధముగా అసంపూర్తిగా అసంతృప్తికరముగా ఉన్నవి.

కేంద్రశాసనసభకున్నూ (రాష్ట్రీయ శాసనసభలకున్నూ తిరిగి ఎన్నికలు జరుపబడుననే ప్రకటన అనుమానాస్పదమైన సందర్భపరిస్థితుల మధ్య చేయబడినది. కొన్ని రాష్ట్రములలో హఠాత్తుగా శాసనసభలు రద్దుచేయబడినవి. దానినిబట్టి మాడగా, కొత్త ఎన్నికలు జరిగే వరకున్నూ తాత్కాలికంగా ప్రజాప్రతినిధులను మంత్రులు వ్యవహరించడము ఆయా రాష్ట్రాల ప్రభుత్వాధికారులకు ఇష్టము లేనట్లుగా కన్పించుచున్నది. ఆ రీతిగా విముఖత్వము వహించుట సమర్థనీయమైన విషయము కాదు. కేంద్ర శాసనసభకు ఇంకను 1919 సం॥ ఇండియా ఆక్టు మాత్రమే వర్తించుచున్నది. ఆ కేంద్ర శాసనసభకు సభ్యులను ఎన్నుకొనే వోటర్లు మొత్తము జనసంఖ్యలో నూఱికి ఒకరు కంటెను తక్కువగా లెక్కతేలుచున్నారు. ఇటువంటి నిర్వీర్యమైన ప్రజాప్రాతినిధ్య లోపముగల యీ కేంద్ర శాసనసభను ఇంకను అమలులో నుంచుట సమంజసముకాదు. భారతదేశ స్వాతంత్ర్య పురోభివృద్ధికి యుక్తమని సమర్థింపదగినదన్నీ కాదు. కేంద్ర శాసనసభకు ఎన్నికలను జరిపే యెడల కేంద్ర శాసనసభకు సంబంధించిన నియోజకవర్గములలో ఎక్కువ మందికి వోటింగు హక్కులను కలుగజేసి, వోటర్ల జాబితాలను పునః పరిశీలన చేసి విస్తరింప జెయ్యాలి. ఇందుకు కొంతకాలహరణమైనప్పటికీ యీ పని జరగాలి. కేంద్ర శాసనసభకుగాని రాష్ట్రీయ అసెంబ్లీకుగాని వోటర్ల జాబితాలను తిరిగి సవరించి తయారు చేస్తామని వాగ్దానములు చేసిరే గాని ఆ ప్రకారముగా చేయుటలేదు.

కాంగ్రెసు సోషలిస్టు పార్టీ, ఫార్వర్డు బ్లాకు, కిసాను సంఘములు మున్నగు స్వతంత్రసంఘములపై ఇంకను ఆంక్షలను తొలగించలేదు ఇట్టి సందర్భస్థితిలో న్యాయమైన యథేచ్ఛమైన ఎన్నికలు జరుగుట అసంభవము. అదన్నీ కాక న్యాయవిచారణ లేకుండా వేలకొలది యింకను రాజకీయ చర్యలలో పాల్గొన్నందుకై జెయిళ్లలో శిక్ష నుభవించుచున్నారు. కొన్నిప్రాంతములలో అధికారుల అనుమతిలేకుండా బహిరంగసభలను జరుపుటకు వీలులేదు. రాజకీయనేరములకుగాను జెయిళ్లలో ఎక్కువకాలము బందిఖానాలో యుండుటవల్ల కొందరికి తమరమనియోజకవర్గప్రాంతములయందు స్థిరావాసములోపము కలిగి తద్వారా వోటింగుఅర్హతలు లేకుండాపోయినవి. ఇట్టిస్థితిలో న్యాయమైన ఎన్నికలు జరుగుటకు అవకాశములేదు.

దేశములో ఆహారపదార్థముల పన్నయి విషయములోను, వస్త్రముల పన్నయి విషయములోను విస్తారంగా లంచగొండితనముతోకూడిన పరతంత్ర వ్యాపారం జరుగుచున్నది. అందువల్లనే బెంగాలులో కాటకం సంభవించినది. అందుకు బాధ్యులున్న ఇండియా ప్రభుత్వమేమి జవాబుదారీ యున్నది. అట్లయ్యిన ఎన్నికలు పూర్తి అయ్యేవరకున్నూ కొన్ని మాసాలవరకున్నూ యీ అపభ్రంశ అసమర్థ ప్రభుత్వ చక్రమే సానుభూతి వుండవలెనని ప్రకటింపబడెను. భానినిబట్టి చూడగా భారతదేశములో అధికారమును బ్రిటిషువారు కిట్టైనంత దీర్ఘకాలము తమకు సాధ్యమైనప్పుడు ప్రయత్నాలతో పాయము ద్వారానూ తమ చేతులలోనే ఉంచుకోవలెనని సంకల్పించి యున్నట్లుగా తోచుచున్నది.

పై జెప్పిన అవరోధములెన్నియున్నప్పటికీ, ప్రజాసంకల్పమును బుజువుచేయుటకై అందులో ముఖ్యముగా, బ్రిటిషువారి హస్తగతమైయున్న ఇండియా ప్రభుత్వాధికారమును ప్రజాప్రతినిధి ప్రభుత్వవర్గమునకు ట్రాన్సఫరు చేయవలెననే విషయములో ప్రజాభిప్రాయమును వ్యక్తీకరించుటకై రాబోవు ఎన్నికలకు కాంగ్రెసు నిలువబడి పోటీచేయవలెనని యీ అ. భా. కాం. కమిటీ తీర్మానించుచున్నది. అందుకొరకై చేయవలసిన ఏర్పాటులన్నియు చేయవలసినదిగా కాంగ్రెసు వర్కింగ్ కమిటీని కోరుచున్నది. ఈ ప్రధాన సారాంశముల విషయములో ప్రజలందరు తమ అభిప్రాయమును కాంగ్రెసుతో ఏకీభవించి వ్యక్తీకరింపగలరని యీ అ. భా. కాం. కమిటీ ఆశించుచున్నది. అంతేగాక గత సంవత్సరంలో గడిచిన అనుభవమును, సామర్థ్యమును వినియోగించి భారతదేశ స్వాతంత్ర్యమునకై సాగించవలసిన పోరాటమును త్వరలో నే జయప్రదంగా సాగించవలెనని కూడా ఆశించుచున్నాము.

పటేలుగారి యుపన్యాసం

సర్దారు పటేలుగారు యీ తీర్మానమును సభలో చదువుచు "సంపూర్ణ స్వాతంత్ర్యముతప్ప అంతకు తక్కువైనదికాంగ్రెసుకున్నూ భారతదేశానికిన్నీ అంగీకారయోగ్యముకాదు" అనే మాటలు పల్కినప్పుడు సభ్యులందరును చప్పట్లు కొట్టి తమ ఉత్సాహాతిశయమును ఆమోదమును తెలియజేసిరి.

పటేలుగారు తీర్మానమునుగూర్చి ఉపన్యసిస్తు యిలా అన్నారు:

ఎన్నికలగూర్చిన తీర్మానము సహేతుకాలలో వర్కింగుకమిటీ తయారుచేసినప్పటికి వేవెలుప్రభువు తన ప్రసంగమును చేసియుండలేదు.

వేవెలు ప్రసంగమును విన్నతర్వాత మరొక కొత్త తీర్మానమును తయారు చేయవలసినది. వేవెలు ప్రసంగంలో కొత్త విషయ మేమీలేదు. క్రిప్సు సూచనలనే వారు పునశ్చరణ చేశారు. ఏవో కొలది స్వల్పమైన మార్పులు మాత్రమే ఉన్నాయి. యుద్ధం పూర్తిఅయితేనే గాని ఇండియాకు స్వరాజ్యం ఇవ్వరు అన్నారు. ఇప్పుడు యుద్ధం సమాప్తమైంది. ఇంగ్లాండులో కన్సర్వేటివు పార్టీవారి ప్రభుత్వం పోయి కార్మికపక్షమువారి ప్రభుత్వం వచ్చింది. కాని అందువల్ల బ్రిటిషువారి ధోరణి ఏమిన్ని మారలేదు. ఇండియాలోని అన్ని పార్టీలవారు క్రిప్సు సూచనలను నిరాకరించియుండిరి. కాని మూడేళ్లయిన పిమ్మట తిరిగి ఆ సూచనలనే మనకు చేయుచున్నారు. బ్రిటిషువారిలో కొత్త మార్పు కలిగిందనే భ్రమతోనే కాంగ్రెసు నాయకులు సిమ్లాసభకు హాజరైయుండిరి. కాని, ఆ సభలో వేవెలుప్రభువు రాజకీయ రాయబారిలాగాన తంత్రాంగంమాత్రంచేశాడు.

కేంద్రశాసనసభకు కన్నికలు జరిగి 10 సం॥ లైనవి. ఇప్పుడున్న సభ్యవర్గం చాలా హత సభ్యవర్గం. అందువల్ల ఎన్నికలు జరుగవలెనని పైప్రాయి అన్నాడు, ఆమాట నిజమే. కేంద్రశాసనసభ చాలా పాతదిపాతివేయవలసినంత పాదని. అది సర్వ నిరుపయోగమైనదనిన్నీ నిర్జీవమైనదనిన్నీ శవపరీక్ష చేసిన పెద్దలుకూడా అన్నారు. ఈ ఎన్నికలు కాలయాపన కోసం ఉద్దేశింపబడినవి. ఇటువంటి సాతపడిపోయిన నిర్జీవమైన యీ కేంద్ర శాసనసభను కొత్తపద్ధతిలోకి మార్చకుండా ఇప్పటికిత తొందరపడి యీ ఎన్నికలను యిప్పుడు జరుపుట ఎందుకు?

వోటర్లసంఖ్య వృద్ధికాలేదు. వోటింగు అర్హత ప్రమాణములను మార్పుచేయలేదు. అధికసంఖ్యాక పక్షమువారే ఎన్నికలైన మిమ్మట ప్రభుత్వ కార్యవర్గమును ఏర్పాటు చేయవచ్చునని నిర్ణయము కూడా లేదు. కనుక యీ ఎన్నికలనుయిప్పుడుజరుపుటలో ప్రత్యేకంగా సార్థకతలేదు.

రాష్ట్రీయ అసెంబ్లీ సభల వోటర్ల జాబితాలు 1941 సం॥లో తయారుచేసినట్టివి. (సంయుక్త పరగణాలలోని వోటర్ల జాబితాలు 1941 సం॥నకు కూడా చాలా పూర్వమే తయారైనవి అని సభలో కేక. ఎన్నికలు జరిగేలోపుగా ప్రాంతమంత్రివర్గములు తాత్కాలికంగా వ్యవహరించుటకు అవకాశంకూడా యివ్వలేదు. ప్రాంత కాంగ్రెసు మంత్రివర్గం తిరిగి యిస్తకు అధికారం స్వీకరింపవలెనని బొంబాయి గవర్నరు సర్ జాన్ కాత్లీ తన అభిప్రాయమును తెలియజేశాడు. కాని, అతనిపై అధికారులు అన్యథా నిర్ణయించారు. ఈ ఎన్నికలయందు కాంగ్రెసువారు అధికారంలో ఉండి పలుకుబడి ప్రయోగించకూడదని బ్రిటిష్ అధికారుల సంకల్పము.

కాంగ్రెసు నాయకులు "క్విట్ ఇండియా" (ఇండియా వీడిపొండి) అనే తీర్మానమును ఒకవైపున జపిస్తూ ఉంటే, మరొకవైపున వి. సి. యస్. ఆఫీసర్లు యీ కాంగ్రెసు నాయకులకు స్వాగతమిచ్చి, మంత్రిపదవులను స్వీకరింపవలసినదిగా కోరగలరు? ప్రస్తుతం గాఢాంధకారంలో ఉన్నది మన స్వాతంత్ర్య పోరాటం. సూర్యోదయానికి పూర్వము యీ కటిక చీకటి విస్తరించింది. బ్రిటిషువారికి హృదయం కించిత్తయినా మారలేదు. హఠాత్తుగా రాష్ట్రీయ అసెంబ్లీలను రద్దుచేయడం సాగించారు. వోటర్ల జాబితాలను సవరించుటకు వీలు లేదన్నారు.

కొన్ని రాష్ట్రాలలో 93 సె॥ ప్రకారం అధికారం ఇంకా గవర్నరులే వలయిస్తున్నారు.

పరిస్థితులు ఎంత అపసవ్యముగా ఉన్నప్పటికీ కాంగ్రెసుసభవారు యెన్నికలలో పోటీ చేయవలంచిరి.

పోటీచేయకపోతే దేశవిద్రోహులైనవారు ఎన్నికలలో గెల్చుంది అధికారం వహిస్తారు. కాంగ్రెసు సభవారు యీపద్ధాతి జాతి మేలుకొరకై పాటుపడుతున్నారు గాని ఏదో ఒక ప్రత్యేక మత సంఘం కోసంకాదు.

నెనకటి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో సర్. రామస్వామి మొదలియారుగారు కాంగ్రెసు అభ్యర్థియైన సత్యమూర్తిగారిచే ఓడింపబడెను. కాని ప్రజలచేనిరాకరింపబడిన ఆ. రామస్వామి మొదలియారుగారే నేడు వైస్రాయి కార్యవర్గ సభ్యులుగా ఉన్నారు.

రాబోయే ఎన్నికల్లో పార్టీతగాదాలతో వృథా కాలయాపనచేయరాదు. కాని, కాంగ్రెసు అభ్యర్థులను నిర్ణయించునప్పుడు ఒకరికి అవకాశం, యిన్నిక మరొకరికి అవకాశం యిచ్చుకునే స్పర్థలను మనస్సులో కల్పించుకొనకుండా కాంగ్రెసు విజయమునకే అందరూ కృషి చెయ్యాలి. శాసనసభలో అత్యధిక స్థానములను, మనము వశపరచుకోవాలి. కాంగ్రెసు దృష్టిలో బ్రిటిషు కన్సర్వేటివు పార్టీకంటె బ్రిటిషు కార్మికపక్షము ఎడల ప్రత్యేకాభిమానభావంలేదు. బ్రిటిషువారందరూ, ఏ పార్టీవారైనప్పటికీ, కాంగ్రెసుసభవారి కోరికలకు ప్రతికూలురుగానే యున్నారు. మన స్వాతంత్ర్యం మనకురావాలి. నష్టే అయిదు సంవత్సరాలలో మనదేశ స్వాతంత్ర్యమును మనము సాధించాలి.

ఈ తీర్మానమును సభలో అందరూ ఏకగ్రీవంగా ఆమోదించవలసినదని కోరుచున్నాను.

అధ్యక్షుని హెచ్చరిక

అ. భా. కాం. కమిటీ కేవలము వ్యవహార విషయములను నర్చించుటకై ప్రయివేటు సభగా సమావేశం కావాలి. కాని యీ రీతిగా ప్రేక్షకజనంతో నిండిన బహిరంగ సభగా సమావేశం కాగూడదు. అని సభాధ్యక్షులైన ఆజాదుగారు లేచి అన్నారు. ఇంత పెద్ద సమావేశం ఇదివర కెన్నడూ జరుగలేదన్నారు.

గోవిందవల్లభ పంతుగారి యుపన్యాసము

సంయుక్త పరగణాల మాజీ ప్రధాని యగు పండిత గోవిందవల్లభ పంతుగారు యీ తీర్మానమును బలపరుస్తు యిలా ఉపన్యసించాడు.

ఇప్పుడు బ్రిటిషుప్రధానిగాఉన్న ఆట్లీగారు ఇటీవలే ప్రైమను కమిటీయందు సభ్యులుగా నుండిరి. ఆయన భారతదేశానికి చిరకాలమిత్రుడు వారికి అనేక యితర వ్యవహార కార్యభారము లున్నప్పటికీ, భారతదేశ సమస్యను పరిష్కరింప బూనుకొనుట చాలా గొప్పవిషయం. కొత్త ఇండియా కార్యవర్గియను పెథిక్‌లారెన్సుగారికి ఇప్పుడు 73 సంవత్సరముల వయస్సు. వీరిప్పుడు బ్రిటిషు అధికారాన్ని ఇండియాలో తగ్గించే ఉపాయం, ఆలోచిస్తున్నారు. స్వాతంత్ర్యం మన జన్మహక్కు. దానిని మనమే సాధించి తీసికోవాలి. గత 8 సం॥లోను సంభవించిన సంఘటనలను బట్టి ఆ విషయము యథార్థమగుగాలదు. కార్మికపక్షప్రభుత్వం ఏమోచేస్తుంది, ఏమో ఉద్ధరిస్తుంది అంటే చినదనకు కొంచెము త్రవ్వి ఎలుకను పట్టినట్టయింది ఇండియా కార్యాలయమును రద్దు చేస్తామని బ్రిటిషుకార్మికపక్షము పార్లమెంటు ఎన్నికలకు పూర్వం అన్నారు. కాని యీవిషయమై వేవెలు ప్రసంగంలో గాని ఆట్లీ ప్రసంగంలో గాని ఏమీలేదు. "స్వపరిపాలన" అనే మాటను వారి ప్రసంగములలో ప్రయోగించారు కాని "స్వాతంత్ర్యం" అనే మాటను ప్రయోగించలేదు. బ్రిటిష్ గవర్నమెంటువారు ఏదో కొత్త చిక్కులను కల్పిస్తూనే ఉన్నారు. మంచుమేఘంలో నిల్చుంటి మంచుగడ్డను తయారుచేయవలసినదిగా కోరితే ఎట్లా ఉంటుందో బ్రిటిషువారు మన భారతదేశమునుగూర్చి పరిష్కారమార్గాలలో చించవలెనని కోరుకుండకూడా అలాగే ఉంది. (సభలో నవ్వు) వారిచేతుల్లో ఉన్న అధికారం వారు వదులుకోవడానికి యిష్టపడుట లేదని ఇందువల్ల అర్థమవుతున్నది.

కనుక, "క్విట్ ఇండియా" తీర్మానము నే జరిగించాలి. మరకు ఇంకొక శరణ్యం లేదు. ఎన్నికలలో మనము అప్రతిహతంగా ఎదిరించి విజయం పొందగలము.

ఫలహారములకై అంతట సభవారు లేచిరి.

శ్రీమతి కమలాదేవి సవరణ

ఫలహారానంతరం సభవారు సమావేశమైనపుడు కాంగ్రెసు ఇప్పుడు ఎన్నికల్లో ఎందుకు పోటీచేస్తోందో తెలియజెప్పా॥ శ్రీమతి కమలాదేవి, పటేల్ తీర్మానానికి ఒక సవరణను తెచ్చింది. వెంటనే అధికారం ప్రజలపరం చెయ్యాలని, రాజ్యాంగసభను నిర్మించాలనీ, బ్రిటిషు ఇండియాలోను, సంస్థానాలలోను నమోజక ఓటు ద్వారా ప్రతినిధులను ఎన్నుకోవాలనీ ఆమె కోరింది. ఇప్పుడు ఉన్నపాతంగా నియోజక వర్గాలపై జరిగే ఎన్నికలవల్ల వచ్చే రాజ్యాంగసభ పరిపూర్ణమైన ప్రాతినిధ్యం గలిగినదెట్లా అవుతుందనీ, సంస్థానాల నిజప్రతినిధులను పరిచేస్తారా అనీ అడిగింది.

కమ్యూనిస్టు సభ్యువిగతి

డా॥ ఆత్రఫ్ ఒక సవరణ ప్రతిపాదింపగానే ఆయన మాట్లాడరాదని సభ్యులు పట్టుబట్టారు. కాంగ్రెసు కమ్యూనిస్టులపై ఆధారు నిర్ణయానికి వచ్చేదాకా ఆత్రఫ్‌గారికి మాట్లాడే హక్కు ఉన్నదని అజాద్‌గారన్నారు. డా॥ ఆత్రఫ్‌గారు నోరు విప్పేసరికి మళ్లీ గలభా ప్రారంభమైంది. ఆయనమాటలు సరిగ్గా వినిపించలేదు. స్వయం నిర్ణయసూత్రంలో కాంగ్రెసు సందేశం ముస్లంలకు అందలేదని ఆయన అనే సరికి సభలో బయలుదేరిన గందరగోళంలో ఆయన మాటలు లీనమైపోయినయి. ఇంతలో 5 నిముషాలు దాటేసరికి ఉపన్యాసం ముగించవలసిందని అధ్యక్షులు ఉ

బోషలిస్టు చిత్రము - దీని మాదిరిది యిదే మొదటిది

స్నేహప్రభనటించిన

నయతరణి (హిందీ)

ఆదినుండి తుదినరకు మిమ్ముల నానందపరచును.

వెల్లింగ్టన్ (మౌంట్‌రోడ్, మద్రాసు)

యునైటెడ్ ఫిలింసు రిలీజు.

సుకుమారమైన చర్మానికి

యెక్కువ రక్షణ కావాలి

ప్రతి కోమలమైన శిశువు చర్మాన్ని కూటి

కూర సబ్బు Cuticura Soap కాపాడును.



కూటి కూర సబ్బు

CUTICURA SOAP

Children's THROATS

NEED SPECIAL PROTECTION IN COLDS

చిన్నపిల్లలు ముఖ్యంగా జలుబు, దానివల్ల యేర్పడు దగ్గు, కొంతూచుకొనుట, ముక్కులు బిగియుట మొదలగు అవస్థలకు శీఘ్రంగా లోనగుదురు. జలుబు చిహ్నాంకన బడటంలోనే. టుసనాల్ వాడుము అది నిరపాయకరమైన, అమోఘమగు చికిత్స. దాని రుచి గూడా చిన్నపిల్లలకు యిష్టంగావుండును

TUSSANOL For COUGHS

MARTIN & HARRIS LTD., CALCUTTA

వారి కుయుక్తులను తెలుసుకొని

వారికి భంగము గలుగజేయుడు

నావద్ద సరకు లేదు

ఇదికల్లనీమీద పోలీసుకు రిపోర్టు చేస్తాను

ఎంతటో అధిక లాభదాంధకులు, మీరు ఎక్కువ రకం ఇస్తే రప్పు, తమ వద్ద సరకు లేదని, నటనచేయుదురు. వారిపై తక్షణమే పోలీసులు రిపోర్టు చేయుడు. వారి దుకాణము జప్తుగోరా చేయబడును.

బ్లాక్‌మార్కెట్టులో

ఎక్కువ డబ్బివ్వనని చెప్పుడు

- అప్పుడు బ్లాక్‌మార్కెట్టే యుండదు

(భారత ప్రభుత్వపు ఆప్రవ్మెంటు మరియు బ్లాక్‌కౌటింగ్ శాఖవారిచే ప్రకటింపబడినది.)

దేవత శ్రీరామమూర్తి వర్ధంతి

పారిశ్రామికాభివృద్ధికి వి. ఆర్. చిత్రగారి సూచనలు

రాజమహేంద్రవరము, సెప్టెంబరు 20: కీ॥ శే॥ దేవత శ్రీరామమూర్తిగారి వర్ధంతి ఉత్సవ సందర్భమున నిన్న ఉదయము విక్రమహాలులో రాట్నపోటీ పరీక్షలు, సంగీతపోటీ పరీక్షలు జరిగినవి.

సాయంకాలము 6-30 కు విక్రమహాలులో సుప్రసిద్ధ దేశభక్తుడును, మదరాసు న్యూలు ఆఫ్ ఆర్ట్సు అండ్ క్రాఫ్ట్సు మాజీ సూపరింటెండెంటు నగు వి. ఆర్. చిత్రగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగినది.

వి. ఆర్. చిత్రగారు తమ స్నేహితులగు కీర్తిశేషుని స్మరించి వారిచేరట, వారి స్మారక చిహ్నముగ స్థాపించబడిన పారిశ్రామిక గ్రంథాలయ వార్షికోత్సవ మునుకూడ నేడు జరుపుచున్నామన్నారు. సభ జరుగుస్థలము జిల్లా కమర్షియల్ మ్యూజియములోనే దేవత శ్రీరామమూర్తి పారిశ్రామిక గ్రంథాలయ మున్నదనియు ఈజిల్లా కమర్షియల్ మ్యూజియముతో నాకు మొదటినుంచి సంబంధము కలదనియు తెలుపుచూ వి. ఆర్. చిత్రగారు యిలా ఉపన్యసించారు.

చెన్నరాష్ట్రములోనియితర జిల్లామ్యూజియము లెవ్వియు తూర్పు గోదావరిజిల్లా కమర్షియల్ మ్యూజియముతో తూగలేవు. చెన్నపురిలోని సెంట్రలు ఇండస్ట్రియల్ కమ్యూజియముకన్న బాగున్నదని చెప్పకతప్పదు. కాని తూర్పు గోదావరిజిల్లా కమర్షియల్ మ్యూజియములోకూడ లోటుల్లున్నవి. బజారునుంచి పెద్దపాపును తెచ్చి పెద్దహాలులో పెట్టిన, ఇండస్ట్రియల్ మ్యూజియముగా పరిగణింపబడదు. ఇండస్ట్రియల్ మ్యూజియమనున్న నేల్సు ఎంపోరియము కాదు. గాజు అలమారాలలో చనిపోయిన జంతువులను సమకూర్చు సంస్థను ఇండస్ట్రియలు మ్యూజియము అనరు. గ్రామములలోనున్న వడ్రంగులకు, కమ్మరులు, కుమ్మరులు, సాలీలు మొదలుకొని పట్టణములోని దుకాణదారులవరకు సందేశము నివ్వవలసిన బాధ్యత ఇండస్ట్రియల్ మ్యూజియముపై నున్నది. చిన్న చిన్న పారిశ్రామికులకు, గృహ పరిశ్రమలలో పనిచేయు కార్మికులకు నూతన పద్ధతులను తెల్పవలెను. వీరి మధ్యనుండు ఈర్ష్యను పారద్రోలుటకు ప్రయత్నింపవలెను. ఈ తరగతులవారి నందరిని కమర్షియల్ మ్యూజియము ఎసోసియేషనులలో సభ్యులుగా జేర్చి, యీ సంఘములద్వారా వారిచేత దేశసేవ చేయించవలెను.

జిల్లాలో ఏఏ పరిశ్రమలకు అనుకూలమున్నదో, ఏ వస్తువులు దొరుకునో సేకరింపవలసిన బాధ్యత ఇండస్ట్రియల్ మ్యూజియముపైనున్నది. గృహపరిశ్రమల విషయములో ఆరితేరినవారికిని, పరిశ్రమల విషయములో విజ్ఞానము సంపాదించిన వారికిని ధనికులకును స్నేహము కుదురునట్లు చేసి, గృహ పరిశ్రమలకు ప్రోత్సాహము కలుగునట్లు చేయవలెను. తరుచుగా పారిశ్రామిక ప్రదర్శనములను ఏర్పాటు చేయవలెను.

ఈ సూచనలను అమలులో పెట్టుటకు పారిశ్రామిక గ్రంథాలయము అత్యంత అవస్థరము. నేడు అన్ని విషయములలో కూడ నూతన విషయములను కనిపెట్టుచున్నారు. సరిఅయిన గ్రంథాలయము లేనిచో, ఏనెలకు ఆనెల ప్రచురింపబడు పారిశ్రామిక గ్రంథములను చదువుటకు అవకాశము లేనిచో మనము అంతగా పని చేయలేము.

పారిశ్రామిక గ్రంథాలయముతో మనము సంతృప్తిపడకూడదు. పారిశ్రామిక గ్రంథములలోను, పారిశ్రామిక మాసపత్రికలలోను చదివిన విషయములను మన ప్రాంతములనున్న పరిశ్రమలను అభివృద్ధి చేయుటకు ఎట్లు ఉపకరించునని ఆలోచనలు జరుపవలెను. ఇందుకు ప్రయోగరూపమైన పని అవసరము. నూతన పరిశోధనలను చేయుటకు తగిన కేంద్రములను ఏర్పాటు చేయవలెను.

గృహపరిశ్రమలవలన తయారగు వస్తువులు చూచుటకు అందముగా నుండవలెను. మనస్సునకు ఆనందము కలిగించవలెను. మనము నిత్యము ఉపయోగించు వస్తువులు, మనయిండ్లు, మన యిండ్లలోని అలంకారములు కన్నుల పండువుగా నుండవలెను.

గృహపరిశ్రమలలో పనిచేయు విద్యార్థులకు వేతనము లివ్వవలెను. పారిశ్రామిక గ్రంథములను మాతృభాషలోనికి తర్జుమా చేయవలెను. ఇండస్ట్రియల్ మ్యూజియములు యీ పనికి పూనుకొనవలెను.

తమ తండ్రిగారిచేరట పారిశ్రామిక గ్రంథాలయమును పెట్టుటకు శ్రీ రామమూర్తిగారి కుమారులు కొన్ని గ్రంథములు నిచ్చిరని విని మనకు సంతోషించుచున్నాను. ఈ గ్రంథాలయమును వర్ధిల్లజేయవలెనని కోరుచూ విరాగారు ముగించారు.

పిమ్మట కవిసార్వభౌమ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు సంస్మరణ పద్యములను చదివిరి.

జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తిగారు మాట్లాడుచు కాంగ్రెసుజండా ప్రతిష్ఠకై శ్రీరామమూర్తిగారు పోరిరనియు, ఆజండా ప్రతిష్ఠను నిలపవలసిన బాధ్యత ఎల్లరపైనున్నదనియు తెలిపారు.

డా॥ సురమూర్తిగారు మాట్లాడుచు పిరికితనమంటే ఏమిటో శ్రీ రామమూర్తిగారి తెలియదనియు వారు పట్టుదల గలవారనియు అన్నారు.

నైశ్యసేవాసదనమునకు చేసిన సేవను గురించి శ్రీమతి బత్తుల కామాక్షమ్మగారు ముచ్చటించారు.

దేశసేవకు లూకరితయవాలకొకరు స్వర్గస్థులను చున్నారనియు, మామిడి లక్ష్మీపతి, నాళం భీమరాజు, దేవర శ్రీరామమూర్తి, కందుల వీరరాఘవస్వామిగార్ల పేరులను ఆక్రమించి త్యాగబుద్ధితో దేశసేవనము చేయుటకు యువకులు ముందుకు దుమికవలెనని ఆరవ ఆదినారాయణమూర్తిగారు హెచ్చరించారు. పిమ్మట మారిన సరళమ్మగారు మాట్లాడారు.

తరువాత చెల్వరాజగారిచే స్థాపింపబడిన రాజమండ్రి నాట్యపాఠశాల విద్యార్థినులు నాట్యసంగీత ప్రదర్శనములతో, సభికులను రంజింపజేశారు. వందనములతో సభ ముగిసెను.

ఫారాలుదొరకటంలేదు

ఓటర్లను చేర్పించవలసిన పని

పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసుసంఘ సహాయ కార్యదర్శి డాక్టరు తోటి పేర్రాజుగారు యిలా ప్రకటన చేస్తున్నారు.

సెప్టెంబరు 30 లోపుగా ఓటర్ల జాబితాలు సరిజేయుటకు అర్హతగలవారు డివిజనల్ ఆఫీసరుకు - నమోజుకు ఫారాలు పెట్టుటకును, అక్టోబరు 15 తేదీలోపుగా చదువను వ్రాయను నేర్చినవారు - ఓటర్లుగా నమోజు అగుటకును నిర్ణయించినట్లు పత్రికాముఖమున తెలియుచున్నది.

ప్రజలకు - ఇంతవరకును యీ సంగతులు తెలియవు. పట్టణవాసులు విద్యాధికులకే తెలియనప్పుడు - కుగ్రామములలో పత్రికలు చూడనివారిసంగతి చెప్పనక్కరలేదు. ప్రభుత్వమువారు ప్రతిగ్రామమునందు విరివిగా ప్రచురణ జరిగించవలసియున్నది. బాధ్యత గల ఉద్యోగులే దీని విషయములో చెప్పజాలకున్నారు, ఎన్నికలకు ప్రధానమగు ఓటర్ల జాబితాలు తయారుచేయు సందర్భములో కాలనిర్ణయములు ప్రజలకు విరివిగా ప్రకటనలు "టాంటాం" మూలముగా తెలియజేయకపోయినచో - అర్హత గల కొద్దిమందికికూడా ప్రభుత్వము అన్యాయము చేసినవారనుదురు. ఇంతవరకును కావలసిన ఫారములు దొరుకుటలేదు. జాబితాలు చూచుకొనుటకు - అందరకు అందుబాటులో జాబితాలను కట్టవలసియున్నది. కొనదలచినవారికి - డివిజన్ లిస్టులు కాక - గ్రామ లిస్టులుకూడా అమ్ముటకు ఏర్పాట్లు చేయవలసియున్నది. ఇంతవరకును ప్రజలకు తెలియదు, గాన కాలము పొడిగించి విరివిగా ప్రకటనచేయుట ప్రభుత్వ విధియైయున్నది. దీనివిషయములో కాంగ్రెసు వారు ప్రజా సంస్థలు తగు ఆందోళన జరుపవలసియున్నది.

కాంగ్రెసు - సంఘములు - కాంగ్రెసువారు యీ తేదీలను గుర్తించి - ప్రజలలో ఓటుయొక్క విలువ - అర్హతలు - నిర్ణయ తేదీలు ప్రచారము సలిపి అర్హత గల ప్రతివారు ఓటరుగా చేరునట్లు చూడవలసియున్నది. గడువు బహుస్వల్పము. పని బ్రహ్మాండమంతయున్నది. ఇంతవరకూ ఏ ప్రాంతమునందూ - కూడా తెలియనట్లుతోచుచున్నది. ఫారము లా ఇంకను ప్రభుత్వ ఆఫీసులలోనే లభ్యమగుటలేదు. కాన కాంగ్రెసువారు చురుకుగా పనిచేసి ఫారములు అందరకు అందుబాటులోనుండునట్లు ఏర్పాటుచేసి - విద్యార్హ - ఓటర్లను చేర్పింప ప్రార్థన

ఎన్నికల జాబితాలు లేవు

సవరణపద్ధతి మారాలి

విశాఖపట్నం, సెప్టెంబరు 21: శ్రీ పోతుకుచ్చి గంగాధరంగారు యిలా ప్రకటన చేస్తున్నారు:

ఓటర్ల జాబితాలను గురించి మద్రాస్ ప్రభుత్వంచేసిన ప్రకటన సంతృప్తిగాలేదు. రూలు 8 (ఏ) ప్రకారం దరఖాస్తులు సెప్టెంబరు 30 లోగా దాఖలు చెయ్యాలని అపుడు వాటిని ఆలోచించడ మనునని అంటున్నారు. ఈ దరఖాస్తుల పద్ధతి వదిలేసి ప్రభుత్వంవారు రాష్ట్ర మంతటా రివిజనుకు ఉత్తర్వుచేస్తే మంచిది. సెప్టెంబరు 30 లోగా దరఖాస్తు పెట్టకోనట్టి రూలు 2 (ఏ) సెక్షన్ 1 బాపతు దరఖాస్తుదారుల విషయం రివైజింగ్ అధికార్ల ఇష్టానుసారం ఉండేలానున్నది. అక్టోబరు 15 న గాని యీలోగా గాని దాఖలైన దరఖాస్తులన్నీ విచారించటం విధాయకమని ఉత్తర్వుచేయటం అవసరము. ఇంతవరకు చూచుకోటానికిగాని కొనుక్కోటానికి గాని ఇప్పటి ఎన్నికల జాబితాలు ప్రజలకు లభ్యంకాకున్నవి. పైన చెప్పినవిధంగా ప్రభుత్వంవారు ఏర్పరచి వెంటనే దరఖాస్తు ఫారాలు, ఎన్నికల జాబితాలు లభ్యంచేస్తారని నమ్ముతున్నాను.

పెండ్లికోసం ఫోర్జరీ

బ్యాంకి నౌకరుకు సంవత్సరం శిక్ష

ఏలూరు, సెప్టెంబరు 20: బొర్రా సత్యనారాయణ తణుకు ఇండియన్ బ్యాంకులో నౌకరు. పెండ్లిచేసుకుంగామని పిల్ల నడిగితే కాబోయే మామగారు, కనీసం 200 రూపాయలైనా నీ దగ్గర చూపిస్తేనే గాని పిల్లనివ్వన న్నాడట. అంత డబ్బు దగ్గరలేదు. ఉపాయ మాలోచించి, సత్యనారాయణ రెండు రూపాయలు తణుకు పోస్టాఫీసులో సేవింగ్సు బ్యాంకు అకౌంటులో వేశాడు. ప్యాసుబుక్కు వచ్చిన తర్వాత రెండును రెండు వందలుగా, ఒక క్లీడరుగుమాస్తా సహాయంతో దిద్ది, కాబోయే మామగార్కి చూపించాడట. మామగారు సంతోషించి పిల్లనిచ్చి పెండ్లిచేశాడు. తర్వాత సత్యనారాయణ సేవింగ్సుబ్యాంకు అకౌంటు కాకినాడకు ట్రాన్సఫరుచేయమని కాకినాడ పోస్టాఫీసులో దరఖాస్తు పెట్టి, ప్యాసుబుక్కు పోస్టాఫీసులో దాఖలు చేశాడు. పోస్టాఫీసువారు ప్యాసుబుక్కులో చేయబడిన మార్పు కన్పెట్టి, పోలీసువారికి తెలియపర్చారు. సత్యనారాయణ ఫోర్జరీ చేయబడిన పుస్తకాన్ని సరియైనదిగా దాఖలుచేసి మోసంచేయ ప్రయత్నించాడని పోలీసువారు కేసు పెట్టారు. ఏలూరు అసిస్టెంటు సెషన్సుజడ్జీ నిన్న సత్యనారాయణకు ఒక సంవత్సరం కఠిన శిక్ష విధించాడు.

దివితాలూకా విద్యార్థి కాంగ్రెసు మహాసభ

(స్వకీయవిలేఖరి)

బందరు, సెప్టెంబరు 17:— దివితాలూకా విద్యార్థి కాంగ్రెసు మహాసభ 15, 16 వ తేదీలలో అవనిగడ్డలో కల్లూరు సుబ్బారావుగారి అధ్యక్షతన జరిగినది. చివుకుల వెంకటేశ్వర్లుగారు జాతీయ పతాకోత్సవము చేశారు. ఆహ్వాన సంఘాధ్యక్షుడు వి. యల్. యన్. సోమయాజులుగారు అధ్యక్షునకు, డెలిగేట్లకు, అతిథులకు స్వాగతంచేశారు. విద్యార్థులందరు కాంగ్రెసును బలపర్చాలని హెచ్చరించారు.

శ్రీ కొడాలి ఆంజనేయులుగారు మహాసభ ప్రారంభిస్తూ, 1942 ఆగస్టు తేదాది జరిగిన పరిస్థితులను సమగ్రముగా ముచ్చటించారు.

అధ్యక్షులు ఉపన్యసిస్తూ 1942 ఆగస్టు సంఘటనలు మొదలుకొని నేటివరకూ దేశ పరిస్థితులను సింహావలోకనము చేశారు. ఉపన్యాస క్రమములో యిలా చెప్పారు: విద్యార్థులు రాజకీయ పక్షములతో సంబంధము పెట్టుకొనవలెను. విద్యార్థివాలంటీరుగా యుంటే తాను హిందూదేశస్థుడని ప్రథమమున గుర్తించాలి. విద్యార్థులు జాతీయ గీతములలోని సారమును గ్రహించి పాడవలెను. జాతీయతకు విరుద్ధము గాకుండా ప్రవర్తించవలెను. రష్యాదేశములో ప్రజలు యితర రాజ్యములవారి పతాకము నెగురవేయుటకుగాని, కొల్చుటకుగాని స్టాలిను ఒప్పుకొనడు. తన రాజ్యపతాకమునే సేవించాలంటాడు. కాని కమ్యూనిస్టులు అటులచేయక పరజాతి పతాకమును పూజించుచుండగా వారిలో జాతీయతలేదని చెప్పాలి. కాంగ్రెసు దేశములోని రైతులు, యువకులు స్త్రీలది.

మహాత్ముడు భారతజాతీయజీవనజ్యోతి. గాంధీజీ ప్రాణావస్థ దశలో యుండగా సమ్మెలు వలదని కోరిన విద్యార్థులు కమ్యూనిస్టులే. కాంగ్రెసు నిర్మాణకార్యక్రమమును విపులీకరించుచూ, విద్యార్థులు నిర్మాణ కార్యక్రమమును అమలు జరుపవలెనియు, అవిద్యను తొలగించి ప్రజలను ఓటరుపక్షు హక్కుదార్లుగా చేయాలనియు విద్యార్థులను హెచ్చరించి, రానున్న ఎన్నికలలో కాంగ్రెసుకే జయము చేకూర్చుటకు ప్రజలు పాటుపడాలని సుబ్బారావుగారు చెప్పారు.

తెనాలినుంచి వచ్చిన జనాబ్ ఇస్మాయిల్ సాహెబుగారు పాకిస్థాన్ విషయమై ఉపన్యసిస్తూ ఇస్లామునగా శాంతి యనియు, మహమ్మదీయులు కోరు పాకిస్థాన్ వల్ల శాంతి భంగపడుననియు తెల్పిరి. పాకిస్థాన్‌లో యిమిడియుండే రాష్ట్రములలో నూటికి 28 మొదలు 44 వరకు హిందువులున్నారనియు, మిగతా రాష్ట్రములలో నూటికి 14 మాత్రమే ముస్లిములు గలరనియు చెప్పి పాకిస్థాన్ వల్ల మహమ్మదీయులకు ఆర్థికముగా చిక్కులువచ్చుటయేగాక ప్రస్తుతము అనుభవించుచున్న హక్కులు తగ్గిపోవునన్నారు. పాకిస్థాన్‌కు ఒప్పుకొన్న దేశములో అట్టివి చాలా బయలుదేరి దేశమును విచ్ఛిన్నము చేయుననియు చెప్పి పాకిస్థాన్ వల్ల దేశములో అరాజకము వచ్చునా, ఆ సిద్ధాంతము అంగీకారము కాదన్నారు. మైసేని రామకోటయ్యగారు కూడా ఉపన్యసించారు. హేమచంద్ర భాస్కరరావు మున్నువారి ఉపన్యాసానంతరము విద్యార్థి కాంగ్రెసువారు బుర్రకథ చెప్పారు. శనివారం సభ అంతటితో సమాప్తమైనది. ఆదివారం సమావేశములో అనేకతీర్మానములు ఆమోదింపబడినవి.

జపానులో యోధులే రాజనీతిజ్ఞులు

ఈ పద్ధతి పోవలెను

టోకియో, సెప్టెంబరు 20: పెరల్ హార్బరు దండయాత్ర సమయంలో అడ్మిరల్ కిచస్ బుగో నొమురా అనే ఆయన యునైటెడ్ స్టేట్సులో జపాను రాయబారిగా ఉన్నాడు. ఆయన ఈ రోజున ఈ విధముగా చెప్పినాడు. "ఆరోజున అనగా 1941 వ సంవత్సరము డిసెంబరు 7 వ తేదీ అమెరికామంత్రి కార్డెల్ హల్‌కు జపానువారి కాయితము అందించే టప్పుడు జపాను యుద్ధముచేస్తుందని నాకేమీ తెలియదు.

జపాను చక్రవర్తి యిష్టమునకు వ్యతిరేకముగా యువకులు యుద్ధములోకి దిగినారు. విరోధముగాకుండా ప్రయత్నము చేసినాను కాని సాధ్యముకాలేదు. యుద్ధము నా కెంతమాత్రమూ యిష్టములేదు. అమెరికా ఎంతపారిశ్రామిక శక్తిగల దేశమో నాకు తెలుసును. అయితే యుద్ధముచేయవలసి వచ్చినపుడు నిశ్చయముఅయినది.

యుద్ధముచేసేవారే జపానులో రాజకీయవేత్తలు అయిపోయినారు. ఇంకొక యుద్ధము రాకుండా చేయవలసినట్లయితే యీ పద్ధతిని జపానులో లేకుండా చేయవలెను."

యుద్ధం అయిపోతేనేం?

ఇండియా ప్రభుత్వ పబ్లిసిటి డైరెక్టరువారి నంబరు టి ఆర్ ఏ (3) 6245-11-9-45 ప్రకారము ఇతరశిక్షణలకు రిక్రూటింగు ఆపివేయబడినా టైపిస్టు గుమాస్తాలు మాత్రమే ఇంకా కావాలి. గనుక రిక్రూటింగు అవసరము.

ఇంకా కావలెను! టైపిస్టు గుమాస్తాలు! ఇంకా కావలెను!

ఇండియా గవర్నమెంటు లేబర్ డిపార్టుమెంటు టెక్నికల్ ట్రైనింగ్, సివ్‌మిల్ స్కీమ్.

ఉండవలసిన లక్షణాలు: 5 అడుగుల 2 అంగుళాలు పొడుగు, 95 పౌనులతూకం. 5-వ ఫారం ప్యాసు కావలెను. 17½ నుండి 30 సంవత్సరాల వరకు వయస్సు పరిమితి.

వేతనాలు: లాభాలు: బెజవాడలోని రావు బహదూరు గొల్లపూడి సివ్‌మిల్ ట్రైనింగ్ సెంటరులో శిక్షణకాలంలో వేతనం రూ 44-4-0. ఉచిత భోజనం, దుస్తులు, మకాం వసతులు, వైద్య సహాయం అన్నియు ఉచితం. తరువాత రూ 77/ పైన అన్ని ఉచిత వసతులు.

వెంటనే చేరండి. యువకులకు అపూర్వ అవకాశం. వెంటనే చేరండి.

అదే కాదు - యుద్ధంనుండి ఇంటికి వచ్చివేసి పనిలేకుండా ఉన్నవాళ్లందరికి పనులున్నాయి. వివరములకు ఈ క్రింది చిరునామాకు వ్రాయండి:

మేనేజింగు డైరెక్టరు,

రావు బహదూర్ గొల్లపూడి సివ్‌మిల్ సెంటరు,

బెజవాడ.

"ఎన్నికలు"

మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లియొక్క యెన్నికదారుల జాబితాలను తయారు చేయుట, సరిచూచుట, ప్రకటించుట సంబంధించిన నిబంధనలలో ఒక నిబంధన వున్నది. దాని ప్రకారము, ప్రస్తుతము అమలులో వున్న యే యెన్నికదారుల జాబితా అయినను సవరించుటకు యెవరైనను, రెజిస్ట్రేషన్ ఆఫీసరుగారికి దరఖాస్తు పెట్టుకొనవచ్చును. అటువంటి దరఖాస్తు యేదైనా వున్నయెడల దానిని రెజిస్ట్రేషన్ ఆఫీసరుగారు, గవర్నరుగారికి పంపవలెను. దానిమీద యెన్నికదారుల జాబితాలో సవరణ జాబితా తయారుచేయవలసిన దని రెజిస్ట్రేషను ఆఫీసరుకు గవర్నరుగారు ఉత్తరువు చేయవచ్చును. 1945-వ సంవత్సరము సెప్టెంబరు 16-వ తేదిన గవర్నమెంటువారిచే ప్రచురింపబడిన నెం 24 రు ప్రకటనలో ప్రస్తుత మున్న యెన్నికదారుల జాబితా సవరణలకు ప్రజలు అందుకు సంబంధించిన రెజిస్ట్రేషన్ ఆఫీసరుకు దరఖాస్తు చేసికొనవలసిన దని శ్రీ గవర్నరుగారు ప్రజలను కోరియున్నారు. అట్టి దరఖాస్తులను ప్రజలు 1945-వ సంవత్సరము ॥ సెప్టెంబరు 30-వ తేదికి లోగా ఆ యా రెజిస్ట్రేషన్ ఆఫీసర్లకు పంపుకొనవలసియున్నది. జాబితా సవరణ కొరకవలె నని యెవరైనను కోరే యెడల, ప్రస్తుత మున్న జాబితా సవరణ చేయవలెనని కోరుచు వారు సదరు రెజిస్ట్రేషన్ ఆఫీసరుకు ఉత్తరము ద్వారా అడగవచ్చును. దరఖాస్తులు దాఖలు చేయుటకు యింత కంటె యెక్కువ గడువు యిచ్చుటకు వీలుకాదు. అందువల్ల, ప్రజలు సాధ్యమైనంత త్వరలో తమ దరఖాస్తులను పంపి తోడ్పడ గలరని ప్రభుత్వమువారు నమ్ముచున్నారు. దరఖాస్తులు పంపవలసిన వివిధనియోజకవర్గముల రెజిస్ట్రేషన్ ఆఫీసరుల జాబితా ప్రజలకు తెలియగలందులకుగాను దిగువ ప్రకటింపబడినది.

అసెంబ్లీ

నియోజకవర్గము పేరు:	రెజిస్ట్రేషన్ ఆఫీసరు
జనరల్, మహమ్మడన్, ఇండియన్ క్రిస్టియన్, ఆంగ్లోఇండియన్, యూరోపియన్	సిటీకి మద్రాసు కలెక్టరు, మునిసిపాలిటీలలో సహా యితర చోట్ల ప్రతి రెవిన్యూ డివిజనుకు, రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్లు.
	జిల్లా కలెక్టరు
యూనివర్సిటి ...	మదరాసు కలెక్టరు.
యూరోపియన్ కామర్సు	మదరాసు కలెక్టరు.
మదరాసు ప్లాంటర్సు ...	నీలగిరి కలెక్టరు.
సదరన్ యిండియా ఛేంబర్ ఆఫ్ కామర్సు	మదరాసు కలెక్టరు.
నాటుకోటై నగరతార్స్ అసోసియేషన్	మదరాసు కలెక్టరు

కార్మికనియోజకవర్గము:	
(a) నాన్-యూనియన్ ...	తత్సంబంధమైన ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్
(b) ట్రేడ్ యూనియన్ ...	ట్రేడ్ యూనియన్ రిజిస్ట్రారు.
బ్యాంకర్లు యేరియాలు మరియు టైర్బులు	రెవిన్యూ డివిజనల్ ఆఫీసరుగాని, లేదా తత్సంబంధమైన అసిస్టెంటు యేజంటుగాని.

గిల్‌బర్టుస

అతిమూత్ర నివారిణి

ప్రపంచ ప్రసిద్ధిజెందిన "Gilbert's Diabetes Cure" (గిల్బర్టస్ డయాబెటిస్ క్యూర్) యిపుడు యిండియాలో దొరకును. అతిమూత్రవ్యాధికి యిది సిద్ధౌషధమని లోప్పు వైద్య శాస్త్రవేత్తలు అంగీకరించియున్నారు. మూత్రములో చక్కెరను కేరనీయక జబ్బు యెంత కఠినమైనదైన యెంత పురాణమైనదైనా, వెంటనే గుణపరచును. ఇపుడే అమూల్యమైన యీ ఔషధమును ప్రారంభించి, దానివల్ల యేవిధముగా ఆరోగ్యము, జీవితము పెంపొందునో గమనించుడు. ఖరీదు సీసా రు 10/-లు. పథ్యంతోజలకు సరిపోవును. పోస్టేజీవేరు. ఇండియాలో అంతటను అమ్మబడును.

ఏజెంట్లు: ఆస్పా అండ్ కో., 286, చైనాబజారురోడ్, మదరాసు.

కావలెను

ఒక నవనస్తి ఫ్యాక్టరీలో ముఖ్యముగా బేకింగ్ జేసేటప్పుడు, కోల్డు అండ్ హాట్ ప్రాసెస్సులో, టాయిలెట్ టిష్యూలు తయారుచేయగల ఒక పోర్ మెన్‌స్పర్సన్ కావలెను. ఆర్డ్యూలు గ్రేడుపుట్టి జీతము యివ్వబడును. అయిదు సంవత్సరములు అర్హి మెంటు. వివరములకు:

ఆంధ్ర యిజారిగ్ కంపెనీ,
బెజవాడ.

ప్రకటన

బెజవాడ, ఆంధ్ర ఫార్మస్యూటికల్ వర్క్స్ లిమిటెడ్, రిజిస్టర్డు ఆఫీసు, బెజవాడలోని దేశీయులు, కైపు 4 మైళ్ళ దూరములో జి. ఎస్. టి. రోడ్డుమీద వున్న రామదాసస్థాపు పాట్టు, బెజవాడ, ఫ్యాక్టరీ బిల్డింగ్సు గూర్చి బహిరంగ ప్రజలకు, మా ఇన్సూరెన్సులకు, సేల్ హోల్డర్లకు క్రెడిటర్లకు, షేర్యులకు తెలియజేయునదేమనగా యీ ప్రకటించేయడమైనది.

డాక్టరు సి. సూర్యనారాయణమూర్తి,
ఎం. బి. బి. ఎస్., మేనేజింగ్ డైరెక్టరు.

నోటీసు

ఇండియా గవర్నమెంటు :
సప్లయి డిపార్టుమెంటు.

సిమెంటు కంట్రోలు

ఇండియా గవర్నమెంటు, ఇండస్ట్రీస్ అండు సివిల్ సప్లయిస్ డిపార్టుమెంటువారి 30-9-44 తేదీ నెం. 129-C (4) 44 నోటిఫికేషన్ 2-వ పేరా ప్రకారము, ప్రజలకు యిందుమూలమున తెలియజేయునదేమనగా, మద్రాసు ప్రెసిడెన్సీలోని అన్ని జిల్లాలలోను పోర్ట్ ఆర్థరు సహా నార్తు ఆర్కాటులోను అన్ని రకముల క్రొత్తకట్టడపు పనులకు గూడ యిపుడు సిమెంటు దొరకును.

ఒక టన్నుకు మించిన మొత్తములకు, పని వివరములు, కావలసిన పూర్తి మొత్తములు తెలియపరచుచు, ప్రత్యేక ఫారములలో దరఖాస్తుకు చేసినవారికి దరఖాస్తులను పంపుకొనవచ్చును.

ఒక టన్ను అనగా 20 బస్తాల సిమెంటు కనుక దరఖాస్తులను 1-10-1945 తేదీనుండి దరఖాస్తుకు చేసినవారికి పంపుకొన వలసిన అవసరము లేదు. ఇతరచోట్ల నగరములలోని స్థానికనిధులు హౌకర్యము కొరకు, హౌ ఫార్మల్ శాంక్షనుతో అవసరము లేకుండెనే, నిజమైన పనులకు ఒక పార్టీకి సిమెంటు ఒక టన్నువరకు, మద్రాసు 199, మౌంట్‌రోడ్, "ఈస్టు వ్యూ"యందలి సిమెంటు మార్కెటింగు కంపెనీ ఆఫ్ యిండియా లిమిటెడ్, బెంగుళూరు నీటి, కంపెనీ గౌడ కోడ్‌నందలి, సిమెంటు మార్కెటింగు కంపెనీ ఆఫ్ యిండియా లిమిటెడ్, బెజవాడలోని ఆంధ్ర సిమెంటు కంపెనీ లిమిటెడ్ వార్ల స్టాకిస్టులు రిజిస్టర్డు డీలర్లు సప్లయి చేయునట్లు యేర్పాట్లు గావింపబడినవి.

వారి గోడౌన్సుద్వారా డెలివరీ యిచ్చునట్లు సిమెంటు అమ్మకమునకు ప్రస్తుతపు అమ్మకపు రేట్లు ప్రధానముగా ప్రచురింపవలె నని సిమెంటు స్టాకిస్టులు యావన్మందికి యిన్‌స్ట్రక్షన్సు యివ్వనమయినది.

సిమెంటు సప్లయి పొందుటలో యెవరికి కలియను యిబ్బంది కలగు నెడల, సదరు విషయము దిగువ సంతకము చేసినవారికి రిపోర్టు చేయవచ్చును.

H. J. DUGGAN,
Regional Hon. Cement Adviser
to Govt. of India (Madras).
199, Mount Road, Madras.
20-9-1945.

CATARACT

Try Degon's "EYE-CURE" (Regd.) a guaranteed specific for CATARACT and all other eye-troubles. No risk. Thousands cured without operation. Safe, sure, worlds wide reputed and tested. Success guaranteed Particulars free. Price Re. 3/- postage A. 12
KAMALA WORKS (AF),
Panchpora, BENGAL.

ఉచితము
ఫ్రెంచి అర్టు ఫోటోలు
క్రొత్తవి. మంచి అందమైనవి. మంచి పోజులలో తీయబడిన నిజమైన సుందరీమణుల ఫోటోలు. ప్రతి ఆర్డరుకు 1945 యిండియన్ పెన్ మాడల్ ఉచితంగా పంపబడును. స్టాకు మితంగా వున్నది. వెంటనే త్వరపడుడు. 6 (2-102)
GARG BOOK DEPOT,
Anarkali, Lahore.

ఈశ్వర్సు "గనోక్వెట్"
అన్నిసైగలనుఅద్భుతముగతగ్గించును
(అన్నిమందులషాపులలో)
ఈశ్వరఫార్మసీ, రాజమండ్రి

Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, No. 7, Chetty Street, G. T. Madras.

భారతజాతీయ సైన్యాపరాధులు

నేరవిచారణ వాయిదా వేయబడెను

(స్వకీయ విలేఖరి)

ఢిల్లీ, సెప్టెంబరు 21: జపానువారిచే నిర్మింపబడిన భారతీయ సైన్యములు జపానువారి పక్షమునవేసి జపానువారిచే ఏర్పాటుచేయబడిన భారతజాతీయ సైన్యంగా ఏర్పడి బ్రిటిషువారి తాబేదారు భారతీయ సైన్యములపై పోరాడియుండిరనే కారణమున ఆ భారతజాతీయ సైనికులలో కొందరిని యుద్ధరంగములో నిర్బంధించి వారిని నేరవిచారణ చేయవలెనని ఇప్పుడు ఇండియా ప్రభుత్వమువారు సైనిక న్యాయ విచారణాధికారదానిని ఏర్పాటుచేశారు. ఇందులో 4 మంది బ్రిటిషు సైనికాధికారులున్నూ ఒక ఇండియను సైనికాధికారియున్నూ విచారణాధికారులుగా నియమింపబడిరి. విచారణ కర్తలైన సైనికాధికారులలో ఉన్నతాధికారులున్నూ వారి క్రింది స్థాయిగల సైనికాధికారులున్నూ ఉండడంచేత న్యాయనిర్ణయం చేసి తీర్పు చెప్పుటలో క్రింది తరగతి ఉద్యోగాధికారులపై హోదాగల అధికారుల అభిప్రాయాలకు కృతిలేకుండా చెప్పుటకు సందేహించవచ్చును. అందువల్ల క్రింతరగతి సైనికాధికారులను విచారణకర్తల తీర్పు నిర్ణయములేవో ముందుగానే అడిగి తెలిసికొనబడును.

అదిన్నిగాక నేరవిచారణ జరిగి శిక్షలు విధింపబడిన పిమ్మట తిరిగి అప్పీలు చేయుటకు అవకాశముపంగబడును. అదిన్నీగాక, శిక్షను తగ్గించుటకుగాని క్షమించుటకుగాని సర్వసేనాధిపతికిన్ని వైస్రాయికిన్ని, గవర్నరుకిన్ని క్షమాపణ విజ్ఞప్తిని పంపుకోవచ్చును. నిందితులైనవారు న్యాయవాదులను యేర్పాటు చేసుకొనుటకు అవకాశ మొసంగబడును. నిందితులైన వారు తన బంధుజనులతో అందుకొరకై కలిసికొనుటకు అవకాశమివ్వబడును. లేదా యీ నిందితులపక్షము వాదించి న్యాయ విచారణకు తోడ్పడుటకై డిఫెన్సుపక్ష న్యాయవాదకమిటి ఒకటి ఏర్పాటుచేయబడినది. ఈ డిఫెన్సు న్యాయవాదులను నిందితులు కలిసికొనుటకు అవకాశమొసంగబడును.

భారత జాతీయ సైన్యంలో సుమారు 24 వేలమంది ఉన్నారని తెలియుచున్నది. భారతదేశములోనూ లోగానిఆస్ట్రేలియాలోనూ గాని ఉన్నారు. వీరి నందరిని ఇండియాకు తీసికొనుట గానలంచియున్నారు. పైడెప్పిన 24 వేలమందిలో 450 మంది ఉన్నత సైన్యాధికారులు గలరు. (1) షానవాజు ఖాను గారు (2) కాప్టెను జి. యస్. ఢిల్లాన్ గారు (3) కాప్టెను డి. కె. సైగాలు గారు—ఈ ముగ్గురిమీదను నిందారోపణలు చేయబడెను. వారి కేసువిచారణ ఢిల్లీలో అక్టోబరు 8 తేదీని జరుపుటకు నిర్ణయించారు. కాని, యీ కేసువిచారణ ఆ తేదికి జరుగదనియు మరి కొంతకాలము వరకు వాయిదా వేయబడిన దనియు తెలియుచున్నది. యావత్తు భారతజాతీయ సైన్యమును మలయాసుండి ఆస్ట్రేలియాకు చేర్చవలెను.

జపానుకు 12 డివిజన్ల ఇండియా సేన

ఢిల్లీ, సెప్టెంబరు 21: జపాను ఆక్రమణ కొరకై ఇండియా సైన్యం తాలూకు 12 డివిజనుల సేన జపానుకు తదితర ప్రాంతాలకు పంపబడునని తెలియుచున్నది. ఈ సేనల కయ్యెడి ఖర్చును ఇంగ్లండు ప్రభుత్వమువారే భరిస్తారు.

ఆలమూరులో డా॥ చెన్‌హాన్ సెంగ్ ఉద్బోధ

ఆలమూరు, సెప్టెంబర్ 20: డాక్టర్ రాధాకుముద ముఖర్జీగారును చైనాదేశపు ఆర్థికవేత్త డా॥ చెన్‌హాన్ సెంగ్ గారును ఇవాళ ఇక్కడికివచ్చారు. భూమితణఖా బాంకు, సహకార స్టోర్సు, నేతవారి సంఘం, రూరల్ బ్యాంకు, మొదలయిన వాటిని చూచారు. నరసింహదేవర సత్యనారాయణగారు వారిని సత్కరించి వివిధ సంస్థల పనులను వివరించి చెప్పారు. రూరల్ బ్యాంకుకు చెందిన స్థానిక ప్రముఖుల సభలో డాక్టర్ చెన్‌హాన్ సెంగ్ గారు ఇలా తెలిపారు. "చైనాదేశములో సహకార పారిశ్రామిక సంఘాలు ఏర్పడి చూడులక్షల సభ్యులతో వ్యవహరిస్తున్నవి. పారిశ్రామికాభివృద్ధికై కావలసిన మూలధనాన్ని సైవిధంగా సమకూర్చుకొంటున్నాము. ప్రజలకు ప్రతినిత్యము కావలసిన సరకులనన్నిటిని తయారుచేసుకొంటున్నాము." శ్రీ రాధాకుముద ముఖర్జీగారు ఇక్కడ పిజరుగుచున్న గ్రామసేవ నుద్దేశించి ఇలా తెలిపారు. నేతలు నేయించుటయే కాక నాణ్యమైన నూనె మూలనడించి గ్రామపరిశ్రమలను వృద్ధిచేయాలి. పాడిపంట బట్టి సమృద్ధిగా ఉండాలని ఉద్బోధించారు. కాంగ్రెసు యువజన సంఘమువారు రాత్రి చైనుబిడ్డ బుర్రకథ చెప్పారు. డాక్టర్ సెంగ్ గారు చైనాదేశము స్వాతంత్ర్య యుద్ధమునంచి కొన్ని ఘట్టాలను చెప్పారు. భారత చైనాదేశాలు రెండు కలసి ప్రపంచ శాంతికై నిలవాలని చెప్పారు.

బాల-బాలికల విద్యా విధానం వేరగును

అనవసరము గు పోటీయుండరాదు

విద్యాశాఖాధ్యక్షుని సూచన

మదరాసు, సెప్టెంబరు 23: మైలాపూరు నేషనలు గర్ల్సుస్కూలు వార్షికసభకు అధ్యక్షత వహించిన డా॥ బి. బి. డే. విద్యాశాఖ డైరెక్టరుగారు యిక్కడందు పెరంబూరి తరగతులలో బాలురవిద్య-బాలికల విద్యావిధానములలో మార్పుచేయబడునని తెలిపిరి.

పి. సీతారామయ్యగారు, నివేదిక చదివిరి. ప్రధానోపాధ్యాయిని మిస్ నెల్లంగారు వారికాల నిర్వహణంగూర్చి నివేదించిరి. బాలికలు అనిధానములలో ప్రవర్తనములు జరిపిరి.

డా॥ డే గారు యిట్లుపన్యసించిరి:-

"బాలికల విద్యావిధానం గూర్చి ప్రభుత్వంవారు శ్రద్ధగా ఆలోచిస్తున్నారు. 15 సం॥లలో రాష్ట్రమంతటా ప్రాథమిక విద్యనిర్బంధం చేయబడును. ముందుగా కొన్ని ప్రాంతాలలో అమలు జరుపబడిన పిమ్మట పెరంబూరి విద్యాశుంగు, శ్రీలంకవారి శ్రీస్వైవృద్ధిపాంది, మున్నూరు వారి కటతింలో బాగా ఉపయోగపడి, జాతీయాభివృద్ధికి తోడ్పడగల విద్యావిధానం అనుసరింపబడును. బాలురకు గూడ అందరికి ఒక లాంటి విద్యకాక, వృత్తులకుపనికి వచ్చేది, ఎక్కువ మందికి నేర్పబడును. స్త్రీల కవసరమగు నర్సింగు, గృహస్థధర్మ శాస్త్రములు అపుడే యూనివర్సిటీవారు కాలేజీలలో ఏర్పాటుచేసిరి. హైస్కూళ్ళలో గూడ అట్టి మార్పులు చేయబడును. ఆర్జీబ్రా జామిట్రీలు స్త్రీల కవసరం. అవి నేర్చి ప్రావీణ్యత సంపాదించి నృత్తుల ననుసరింపదలచిన స్త్రీలకు తగిన కాలేజీ లుండకపోవు. స్త్రీ విద్యావిషయమున సి. రాజగోపాలాచారిగారి అభిప్రాయములతో నేను పూర్తిగ ఏకీభవించుచున్నాను. ఈ మార్పులకు తగిన యుద్ధానంతర విద్యావిధానము స్కీము తయారుగ నున్నది." అని తెలిపిరి.

ఉత్తరవిశాఖలో స్థితి

శ్రీకాకుళం, సెప్టెంబరు 18: గొంతు లక్ష్మన్నగారు ఉత్తరవిశాఖలోని పోంపేట, కాశీబుగ్గ, బ్రాహ్మణతర్లా, వజ్రపుకొత్తూరు, శాడిపట్ల, గార్లపాడు, వాతెక్కలి, నారమ్మపేట, పోలాకి, పల్లిపేట, కళింగపట్నం, ఒమరివెల్లి మొదలైన సముద్రతీర గ్రామాలలో (గాలివాన వెళ్లినపిమ్మట) ప్రజలు స్థితిగతులను, పంటలు పరిస్థితులను తెలుసుకొని యిట్లు ప్రకటించుచున్నారు.

కరువు యింకను అధికంగానే వున్నది. రోగములు కొంతవరకు సడలినా ఇంకనూ కొన్ని ప్రాంతాలలో యుండనేయున్నవి. యే 2,3 సెంటర్లలోనో తప్ప మిగతా సెంటర్లలో బర్మాకొండితీపులకు సరిగా ఎలవెన్సులు యివ్వడంలేదు. ముఖ్యంగా దూరదూరాన్నున్న బర్మాకొండితీపులను యే 3,4 నెలలకో ఒక దగ్గరకు రప్పించియివ్వడంవల్ల వృథావ్యయప్రయాసలకు బర్మాకొండితీపులు లోనగుచున్నారు. తిరిగి బర్మాలో యథాస్థితిగతులు సంక్రమించేటంతవరకు యీ బర్మాకొండితీపులకు ఎలవెన్సులను ప్రతినెలా సరిగా అందజేయడానికి ప్రభుత్వం యేర్పాటుచేయాలి.

రోడ్డుపనులు యింతవేగం ఆపివేయకూడదు.

యుద్ధానంతరం యిరిగేషన్ స్కీములలో మద్రాసు ప్రభుత్వంవారు యీ వుత్తరవిశాఖ యడల అశ్రద్ధగన్పించెను. ఈ జిల్లాలో కరువు కాటకాలను పోగొట్టడానికి యింగు పారుతూన్న బారాంజ, మహేంద్రతనయ, వంశధార నాగావళి నదులకు ఆనకట్టలు తప్పక కట్టుట కేర్పాటుచేయవలెనని కాంగ్రెసు, కిసాను తదితర ప్రజాసంఘాలు యెంత ఆందోళన చేసినను యుద్ధానంతరములో చేర్చలేదు. యిని చేర్పినచో రాయలసీమయందలి తుంగభద్రా ఆనకట్టవల్ల ప్రయోజనం పొందినట్లు యీ జిల్లాకున్నూ ప్రయోజనం పొందగలదు. చేనేతపారిశ్రామికులకు విరివిగా నూలు యిప్పించి వృత్తులను పోషించవలెను.

ఎస్. ఎస్. ఎల్. సి. ఇంగ్లీషు

స్కూలుఫైనలు ఇంగ్లీషు పెపర్సు పుస్తకాలు ఆలశ్యంగా ప్రకటింపబడినవనుకొనబడుచున్న, అందుకొన్ని భాగాలు 1946 మార్చి పరీక్షకు చదవక్కర లేదని బోర్డువారు నిశ్చయించిరి. ప్రోజులో గోల్డుస్మిత్సు "డాక్టర్సు" కూపరు "లెటర్సు" పద్యాలు "ప్రిపరేషన్సు" ఫ్లయిలుపాంసు తీసేశారు.

కీ. శే. ఇవటూరి సాంబయ్యగారు

బ్రహ్మశ్రీ ఇవటూరి సాంబయ్యగారు 71 వ లోటు ఈ నెల 12 వ మధ్యాహ్నం 2 గంటలకు పరమపదించిరని వైదికశ్రీ చాగంటి అప్పన్నశాస్త్రిగారు తెలుపుచున్నారు: కొత్తపల్లి అగ్రహారం స్వగృహములో వీరు కాలంచేశారు. వీరి ఆత్మకు శాంతి కలుగుగాక!

విడవలూరు దొమ్మి

ఇద్దరి మరణం

నెల్లూరు, సెప్టెంబరు 22: ఇక్కడికి 13 మైళ్ల దూరమున్న విడవలూరు గ్రామంలో నున్న కరిచేలపట్ట నీరుపట్టే బందరభూమిలో పెందుబాలిలవాళ్ళు కొట్లాడుకున్నట్లును, 20 మంది తీవ్రంగా గాయపడినట్లును తెలుస్తున్నది. పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు అక్కడనే ప్రాణం విడిచినాడు. మిగిలిన వారిని నెల్లూరు ఆస్పత్రికి చేర్చారు. ఆస్పత్రిలో ఇద్దరు చిన్నయ్య కాలంచేశారు. ఈ సందర్భంలో దుండగి పోలీసువారు తెలుపుచున్నారు. పోలీసువారు దర్యాప్తు చేస్తున్నారు.

కలరా - మలేరియా

కడప, సెప్టెంబరు 18: ఇక్కడ కలరా ప్రారంభమైనది. 16 సాయంకాలం తరకు 9 మందికి కలరా తగిలి 6 గురు మరణించినారు. ఇంతవరకును 970 మందికి ఇంజక్షనులు చేసినారు. కలరాకు తోడు మలేరియా కూడ చెలరేగుచున్నది. మలేరియా నివారణకై ప్రజలకు ఉచితముగా క్వయినా పంచిపెట్టుచున్నారు. ఇంకను అనేక పద్ధతులు మలేరియా దోమలను నిర్మూలించుటకై అవలంబిస్తున్నారు.

ఓటు హక్కు

కృష్ణాజిల్లా విద్యార్థికాంగ్రెసు కార్యవర్గ సమావేశము అవనిగడ్డలో రాయప్రోలు సీతారామాంజనేయ శాస్త్రిగారి అధ్యక్షతను ఈ 16 న జరిగింది. దసరా సెలవలలో అక్షరాస్యులకు ఓటు హక్కు సంపాదించే విషయంలో కృషి చెయ్యాలి, గాంధీజయంతి సందర్భంలో నిర్మాణ కార్యక్రమాంశాలు అమలు జరపాలి అని వర్కర్లను కోరారు. ఆనంతపురంలో యింజనీరింగు కాలేజీని పెట్టాలి నిందిగా రాష్ట్ర విద్యార్థికాంగ్రెసువారు చేసిన తీర్మానాన్ని బలపరచారు.

నాటక మహాసభ

గుంటూరు, సెప్టెంబరు 20: ఆంధ్ర నాటక కళాపరిషత్తు కార్యకర్త సమావేశం మొన్న నిక్కడ ఈ యీయారు కుమార రాజాగారి అధ్యక్షతన జరిగినప్పుడు పరిషన్మహోత్సవ 13 వ సమావేశం ఇక్కడనే డిసెంబరు 24, 25, 26 వ తేదులలో జరుపనిశ్చయించారు. ఆహ్వాన సంఘం ఏర్పాటుకై ఇద్దరిని నియమించారు. మూలధి సేకరణ చేయనిశ్చయించారు.

బందరు తిరుపతయ్య మున్నను 7 గురు ఈ 8 నుంచి 8 దాకా నందిగామ తాలూకాలోని గౌరవరం మొదలయిన గ్రామాలలో ప్రచారంచేసి రైతు, యువజన కాంగ్రెసు సభ్యులను చేర్పించారు.

మదరాసు ధరలు

మదరాసు, సెప్టెంబరు 24.

వేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం మెడిసిపప్పు డిలీ ఆఫీసువెం 75-8-0 76-8-0 వేరుసెనగనూనె (ఇంగ్లీషు కాండ 500 పౌను గంది) 1-కి తెల్లరకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ (సేల్సుటాక్సుతో నూ) రు. 167-0-0 పెంకాయనూనె 38 పౌనుగం దర్శ 1-కి స్టాకులేదు కొబ్బరికాయలు (ఏలేశురకం) 1100-కి 130-0-0 150-0-0. రెండోరకం కొరడాచేరి 95-0-0: 105-0-0: ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండ 500 పౌనుడిగంది 195-0-0 శక్కెర: కాన్పూరు 51-0 1. 51-10-4.

బంగారు: పెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు పవరను 1-కి (రిఫైనరీ) 52-0-0 పెట్టి బంగారు తులం 77 12-0. వీరపెండి తులము 100-కి (తెల్ల) 134-0-0 తులం పెండి 1-కి 1-6 0.

నూలుధరలు

మదురమిల్సు:— 20 నెం. బూడిదరంగు (10 పౌ) రూ. 11-9-0. 40 నెం. బూడిదరంగు (10 పౌ) 17-14-0. 60 నెం. బూడిదరంగు (5 పౌ) 19-0-0. 80 నెం. బూడిదరంగు (5పౌ) 25-0-0. కోయంబత్తూరు మిల్సు:- నెం. 20½ రంబోడియా (10 పౌ) 11-10-0 40 నెం. కామదేను (10 పౌ) 17-14-0. 40 నెం. ఇతరరకాలు (10పౌ) 17-14-0. 60 నెం. కొత్తరి మొదటిరకం (5 పౌ) 19-0-0. 60 నెం. కొప్పిన్ (5 పౌ) 19-0-0. 80 నెం. ఇతర రకాలు (5 పౌ) 25-0-0. 100 నెం. ఇతర రకాలు (5 పౌ) రూ. 32-8-0.

మదరాసు రేడియో

సెప్టెంబరు 26 బుధవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30: సా॥ 5-30 సి. ఎదరివేలుపిళ్ళ (నాగస్వరం) మ॥ 1-0: సా॥ 6.0 ఇ. ఆర్. దేశాయ్ మ॥ 2-10 హెచ్. పద్మనాభన్ మ॥ 2-30 సా॥ 6-50 జెహూరా రాజారావు (వీణ) సా॥ 7-15 రా॥ 8-15 ఆలమేల్‌మంగల్ రా॥ 9.40 చేపలచిత్రమాధివృత్తి గూర్చి ఆంగ్లమున వి. బిలిలి ఐ. సి. యస్. ప్రసంగం రా॥ 10-0 రమిళనాటకం.

మదరాసు 2. ఉ॥ 7-40: మ॥ 2-5: సా॥ 7-30 తెలుగులో వార్తలు. సా॥ 7.0 నేటివిశేషము. తెలుగులో శ్రీ పి. శ్రీరాములు ప్రసంగం 7-15 తెలుగులో ప్రసారం.

* * *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0 యల్. ఆర్. నిలయేమంపిళ్ళ (వీణలు) సా॥ 6-0 కళ్యాణసుందరం దేశికర్ రా॥ 8-0 రమిళనాటకం రా॥ 9-55 కీర్తనలు.

ఉచితము!
1945-46 క్యాలండర్
మరియు 1945 ఇండియన్ పెన్ మాడల్. స్టాండర్డు మ్యూగ్లు అతరణము నరిగ్రమైన క్యాలండరునూ ఉచితము. 4 పాస్టిగాజులు. పొందాలి ప్రైషన్ రెండు ఉంగరములు. ఒక జత చెవుల పోగులు. ఒక లాకెట్టు. యీ కన్సెషన్ తీసివేయుటకు ముందే వ్రాసికొనువారికి పంపబడును.
KHARKHANA NAYA SONA,
Anarkali (A. M.) LAHORE.
4 (2-57)

DE-LAC SPRAY PAINTS.
డి-లక్ స్ప్రే రంగులు మోటార్లుకు బోర్డులకు ఉపయోగము.
మాన్యుఫాక్చరర్సు:
సయింటిఫిక్ మాన్యుఫాక్చరింగుకో
ఆంధ్రజిల్లాలకు ఏజంట్లు కావలెను.

రాధాక్షయరోగి
క్షయ
గంటలో
వీర్యవృద్ధిగల్గించు
దివ్యౌషధము
తయారుదారు
పీపుల్సు ట్రేడర్సు, బెజవాడ

రా జా స్నో
FOR THE SKIN
"RAJA (REGD.) SNOW"
Removes roughness and makes the skin soft and white and is delicate application for pimples. It is used after bath, after shave and when going outdoors.
ALL INDIA AGENTS: MANYAM & CO. MADRAS
"RAJA (REGD.) SNOW" for Beauty & Complexion
ALL INDIA AGENTS: MANYAM & CO. MADRAS
MADE IN INDIA
కొంటెవులు లేకుండాచేసి ముఖలావణ్యము పెంపొందించును.
రా జా స్నో హెయిర్ ఆయిల్
మెరుగును చల్లదనము చేకూర్చును. పట్టువంటి మెత్తని కురులను పెంచును.

CAPSTAN NAVY CUT
MEDIUM STRENGTH
'కాప్‌స్టన్' సిగరెట్లు కొంటే మంచిది
అవి బాగా మిశ్రమము చేయబడినది.
LM-6 NO 987 CROP 1943 1030 150 880 EX RICHMOND STEMMERY U.S.A.
10 సిగరెట్లు 6 అణాలు
స్థానికముగా గాని రాష్ట్రీయముగా గాని పన్ను వున్నచోట అధికము.
W. D. & H. O. WILLS, BRISTOL & LONDON
CAP/184

యుద్ధమందును, శాంతిసమయమందును ప్రపంచమందంతటా ఈ చిహ్నములు అసమానమైన నాణ్యతను సూచించును.
STANDARD-VACUUM OIL COMPANY
GARGOYLE
(The Liability of the Members of the Company is Limited)
స్టాండర్డు వాక్యూమ్ ఆయిల్ కంపెనీ
(కంపెనీ దాదాపాల్ల బాధ్యత పరిమితమైనది.)
JWT (E) LTD.